ANDHRA JYOTI, VIJAYAWADA Regd, No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

★★★ Telephones 74212, 743 4

సంపుటి 15
సంచిక 103

విజయవాడ, అక్టోబరు 14, 1974 సోమవారం

4 పేజీలు
25 పైసలు

121988

ఒకే స్త్రీకి నెలలో రెండు పురుళ్ళు

లివింపూర్‌లోని అక్టోబర్ 13—ఇక్కడి లేడీ డర్బీ హాస్పిటల్‌లో ఒక స్త్రీకి ఆపరేషన్ చేయగా, ఆమె పొట్టలో జీవంతో వున్న మగ శిశువు కనిపించింది. నెల రోజుల క్రితం ఆమె ఒక మగ శిశువును కన్నది అయితే పొట్టలో శిశువు కదులుతున్న అనుభూతి కలగడంతో ఆమెను పరీక్షచేశారు గర్భకోశం బాగానే వుంది అయితే పొట్టను ఆపరేషన్ చేసి చూస్తే మరొక శిశువు అందులో కనిపించింది. ఇద్దరు పిల్లలు బాగానే పెరుగుతున్నారు

ఘంటా చుట్టలు
శ్రేష్ఠమైనవి
ఎందుకంటే ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన బాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా బయటకు పోనీయక మీ తీర్థశక్తికి తోడ్పడును.
Depot: N.H.R. Nagar, 4 Lane, GUNTUR.
రేవతి టుబాకో కంపెనీ, గొలిగూడ, హైద్రాబాద్ (A.P.)

రాష్ట్రంలో రెండవ పంటకాలంలో అదనంగా ఆరులక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి

విస్తృత పథకాన్ని రూపొందించినట్టు ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 13—రాష్ట్రంలో రెండవ ఎంటలో అదు లక్షల టన్నుల బియ్యం అదనంగా ఉత్పత్తి చేయడానికి సంబంధించిన విస్తృతఎత్తకాన్ని ప్రభుత్వం చేపట్టినట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ చెప్పారు

ఈ అభికంకోసం రైతులకు అవ్వాన్నుల నిమిత్తం ఏడు నుంచి ఎనిమిది కోట్ల రూపాయల సొమ్ము, 180 వేల టన్నుల ప్రత్యేక ఎరువుల కోటా లభించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు

డిసెంబరులో ఈ విస్తృత ఎత్తకం ప్రారంభించగలమన్నారు

చిన్న మధ్యతరగతి రైతులకు, బలహీన వర్గాల సహకార సంస్థలకు మరిన్ని సౌకర్యాలు చేకూర్చవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సహకార శాఖ మంత్రి శ్రీ బి సుబ్బారావు, సహకార కేంద్రబ్యాంకులకు విజ్ఞప్తి చేశారు

సహకార కేంద్ర బ్యాంకుల ప్రతినిధుల రెండు రోజుల సదస్సుకు నేటి ఉదయం ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం చేస్తూ 'బలహీనవర్గాలతో సహాయం చేస్తున్నట్టు అంకెలు, ఆధారాలకు రుజువు చేదాం' అన్నారు

'బలహీనవర్గాల కోసం మనం కేవలం మాటలు మాత్రమే చెబుతున్నామని ఎవరూ అనకుండా వుండేలా కృషి చేయాలి" అని ఆయన సహకార సంస్థల అధికారులకు ఉద్బోధించారు

రైతులకు అవసరమైన ఋణాలగురించి తెలుసుకుని, అక్కడికక్కడే నిర్ణయంచేసే నిమిత్తంబ్యాంకులను ఏర్పాటు చేసే గ్రామాలకు ఎంపికలనిందిగా శ్రీ వెంగళరావు సహకారసంఘాల రిజిస్ట్రార్. ప్రభుత్వ వ్యవసాయ, సహకారశాఖల కార్యదర్శులకు చెప్పారు.

ఈ ఎద్దతివలన చిన్న మధ్యతరగతి రైతులు తరచు శాలూకా జిల్లా ప్రధాన కేంద్రాలకు తిరిగే బాధ తప్పుతుందని ఆయన అన్నారు

సదస్సుకు శ్రీ బి. సుబ్బారావు అధ్యక్షత వహిస్తూ, బలహీనవర్గాలకు ఆర్థిక సహాయం పెంచేనిమిత్తం వారి సహకార సంఘాలను కేంద్ర సహకార బ్యాంకులకు అనుబంధించాలని కోరారు బి ఫారమ్ ఋణాలు తీసుకునేవారి విషయంలో అప్రమత్తంగా వుండాలని ఆయన కేంద్ర బ్యాంకుల ప్రతినిధులకు హెచ్చరించారు అటువంటివారిపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు

ఎస్సుకం నాలుగు జిల్లాలకు మాత్రమే పరిమితమైన చిన్న రైతులకు ప్రత్యేక సహాయ పథకం, వచ్చే రెండేళ్లలో మరి ఎది జిల్లాలకు విస్తరింపజేయనున్నట్టు శ్రీ బత్తిన సుబ్బారావు చెప్పారు

రాష్ట్ర వ్యవసాయరంగానికి స్వల్పకాలిక అవసరాలు 200 కోట్ల రూపాయలు కాగా, సహకారరంగం కేవలం 25 కోట్ల రూపాయల అవసరాలు మాత్రమే తీర్చగలుగుతున్నదన్నారు

వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యం ఎసంగిస్తూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద అత్యవసర ప్రాతిపదికపై ఆరు నుంచి ఏడు లక్షల ఎకరాలు సాగు చేయడం జరిగిందని, ఆ భూములను అభివృద్ధి చేసుకోడానికి ఆ రైతులకు తగిన మొత్తంలో డబ్బు కావాలని చెప్పారు

రైతులకు అవసరమయ్యే నిధులగురించి నిర్ణయించే నిమిత్తం తాను, మరి కొందరు ఉన్నతాధికారులు ఆ ప్రాంతంలో పర్యటనకు వెళ్ళనున్నట్టు కూడ ఆయన తెలిపారు

తొలుత రాష్ట్ర బ్యాంకి అధ్యక్షులు శ్రీ ఎ వాసుదేవరావు అధ్యక్షోపన్యాసం చేస్తూ, సహకార సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు

బకాయిలు ఎక్కువైనందువల్ల ఋణాలు ఎక్కువగా ఇవ్వలేకపోయిన్నామన్నారు 1973 జూన్ 30లో కేంద్ర సహకార బ్యాంకుల బకాయిలు 20.11 కోట్లు కాగా ఈ ఏడాది జూన్ 30 నాటికి 15.69 కోట్లకు తగ్గిపోయినందుకు ఆయన సంతోషం తెలిపారు

సహకార సంస్థలకు రిజిస్ట్రేషన్ ఖర్చులు, స్టాంపుడ్యూటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సౌకర్యం భూమితనఖా వ్యాపారులకు మెట్టభూముల విషయంలో పని ఎకరాలకు, మాగాణిభూములకు అదెకరాలకు ఇస్తున్నారన్నారు.

ఈఏడాది స్వల్పకాలిక ఋణాలు 33కోట్ల రూపాయలు, మధ్యకాలికఋణాలు రెండు కోట్ల రూపాయలు ఇవ్వనున్నట్టు శ్రీ వాసుదేవరావు చెప్పారు

సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ టి లక్ష్మారెడ్డి, బ్యాంకి మేనేజింగ్ డైరెక్టరు శ్రీ శ్రీవత్సవ్ కూడా ప్రసంగించారు.

రాబీ పంటకాలంలో అదనంగా రెండు లక్షల హెక్టార్ల భూమిని సాగులోకి తేవడం జరుగుతుందని ఈ పొలానికి నీటి విడుదలకు ఏర్పాట్లు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు

రాబీ కాలంలో 8.8 లక్షల హెక్టార్ల సాగు జరుగుతుందని, అయితే ఆహార ధాన్యాల ఉత్పత్తి హెచ్చించే లక్ష్యంతో అదనంగా ఈ భూమిని సాగులోకి తేవడం జరుగుతున్నదని ఆయన వివరించారు.

రాబీ ఎంట ఏప్రిల్‌లో కోతకు వచ్చే విధంగా, డిశంబరులోనే నాట్లు వేయడానికి వీలుగా ఏర్పాట్లు జరుగుతున్నట్టు ఆయన చెప్పారు. ఈ అదనపు ఆయకట్టుకు, వ్యవసాయమంత్రిగా ఎదనీ విరమణ చేయబోయే ముందు శ్రీ సి సుబ్రహ్మణ్యం 18 వేల టన్నుల నత్రజని ఎరువుల విడుదలకు ఉత్తర్వులు యిచ్చినట్టు శ్రీ వెంగళరావు తెలిపారు

వాయువ్య సరిహద్దు రాష్ట్రంలో అయిదు చోట్లబాంబుప్రేలుళ్ళు

ఇద్దరి మృతి : 20 మందికి గాయాలు

రావల్పిండి, అక్టోబరు 13— ఇక్కడగల ఒక అంతర్జాతీయ హోటల్ ముందు భాగంలోని ఒక పూలకుండీలో నేడు బాంబు ప్రేలి ఇద్దరికి గాయాలు తగిలాయి.

వాయవ్య సరిహద్దు రాష్ట్రాలలోని రెండు పాకిస్తాన్ నగరాలలో నేడు మొత్తం అయిదు బాంబులు ప్రేలి ఇద్దరు మరణించారు. 20 మందికి గాయాలు తగిలాయి ఈ ఘటనలకు బాధ్యులైనవారిని నిర్దాక్షిణ్యంగా అణచివేయగలమని రాష్ట్ర హోం మంత్రి హయత్ మహ్మద్ తెలిపారు.

హోటల్ బయట గాయపడినవారిలో మహిళకూడా వున్నారు

"భుట్టోతో శిఖరాగ్ర సమావేశానికి ప్రస్తుతం అవకాశాలులేవు" : ప్రధాని వివరణ

న్యూఢిల్లీ అక్టోబర్ 13—ప్రపంచదేశాలలో ఇండియా వ్యతిరేక ప్రచారాన్ని పాకిస్తాన్ నిలుపు చేయనంతవరకు భుట్టోతో సమావేశం జరిపే అవకాశాలు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఎరికిలిందడంలేదు

"షిమ్లాస్ అనే ఉద్దా ఎత్రికకుఇచ్చిన ఇంటర్వ్యూలో చైనా, ఇతరదేశాలలో పాకిస్తాన్ చేస్తున్న ఇండియా వ్యతిరేక ప్రచారం ఎట్లా శ్రీమతి గాంధి విచారం వ్యక్తంచేశారు

'ఉభయ దేశాల నాయకులు సమావేశం కావడం మంచిదే అయినప్పటికీ ప్రస్తుతం అటువంటి సమావేశం అవసరంలేదని' శ్రీమతి గాంధి, ఒక ఎత్రికకు జవాబుగా చెప్పారు

పశ్చాదిస్తాన్ విషయంలో ఇండియా ఎట్టి ఆసక్తి చూపించలేదని ఆమె స్పష్టం చేశారు.

ఇండియాకు వ్యతిరేకంగా అరబ్ రాజ్యాలు పాకిస్తాన్‌ను సమర్థించడాన్ని ఆమె ఎస్తావిస్తూ, ఇతరులు చెప్పేమాటలు లేదా చేసే పనుల ఆధారంగా మనం విధానాలను రూపొందించుకోము మన విధానాలు రూపొందించుకోము మన విధానాలపైన విధానాలు ఆధారపడివున్నాయి' అని అన్నారు

ఇందో-సోవియెట్ స్నేహం కూడా కొన్ని సిద్ధాంతాలపై ఆధారపడి వుందన్నారు అమెరికాతో కూడా స్నేహం వుందే దని అయితే ఆ దేశం ఇండియా, పాకిస్తాన్‌లను ఒకే గాటన కట్టివేస్తున్నదని ప్రధాని పేర్కొన్నారు

'బంగ్లాదేశ్‌లో ఇండియాకు వ్యతిరేకత ఎక్కువవుతున్నదన్న మాటను ప్రధాని అంగీకరించలేదు

దేశంలో ఆహార సంక్షోభాన్ని శ్రీమతి గాంధి ఎస్తావిస్తూ ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోడానికి కాను సంకోచించనని, కాని ఎగుమతిచేసే దేశాలలోనే ఆహార ధాన్యాల కొరత ఏర్పడిందని, సహాయం రూపంలో ధాన్యాలు సరఫరా చేయడానికి ఏదేశం ఇష్టపడడం లేదని చెప్పారు

ఎస్తుత అంతర్జాతీయ ఎరిస్థితి దేశంలో ద్రవ్యోల్బణానికి కొంతవరకు కారణమని శ్రీమతి గాంధి అన్నారు

బంగ్లాదేశ్‌లో పాక్ జాతీయుల సమస్య

బంగ్లాదేశ్‌లో వున్న మూడు లక్షల మంది పాకిస్తానీయులను స్వీకరించడం మినహా పాకిస్తాన్‌కు మరొక ప్రత్యామ్నాయ మార్గంలేదని బంగ్లా ప్రధాని షేక్ ముజిబ్ అన్నారు పాకిస్తాన్ వారిని స్వీకరించకపోవడం ఎట్లా అయన విచారం వ్యక్తం చేశారు

"న్యూస్ విక్" పత్రికకు అయన ఇంటర్వ్యూ ఇస్తూ బంగ్లాదేశ్‌లో ఏడు లక్షల మంది బెంగాలీయేతరు లున్నారని, వారిలో నాలుగు లక్షల మంది అక్కడే వుండాలని ఎన్నుకుంటుకోగా మూడు లక్షలమంది పాకిస్తాన్ వెళ్ళిపోవాలని కోరుకుంటున్నారని వివరించారు

పాకిస్తాన్‌తో తిరిగి టెలికమ్యూనికేషన్ సంబంధాలు

రావల్పిండి, అక్టోబర్ 13— 1971 డిసెంబరు నుంచి ఇండో-పాకిస్తాన్‌మధ్య రద్దయిన టెలికమ్యూనికేషన్ సంబంధాలు వచ్చే మంగళవారం నుంచి పునరుద్ధరించనున్నట్టు పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఇస్లామాబాద్‌లో చెప్పారు

ఉభయదేశాలమధ్య టెలిగ్రాఫ్ టెలిఫోన్ టెలెక్స్ సర్వీసులకు రావల్పిండి, న్యూఢిల్లీ అంతర్జాతీయ కార్యాలయాలుగా వుంటాయని అయన చెప్పారు

టెలి కమ్యూనికేషన్స్ పునరుద్ధరణకు సంబంధించి ఉభయ దేశాలు గత నెల ఇస్లామాబాద్‌లో ఒప్పందానికి వచ్చాయి

ఈ నెల 1వ తేదీనుంచి ఇండియా పాకిస్తాన్ ప్రజలు టెలిఫోన్‌పై సంభాషణలు జరుపుకోడానికి వీలుంటుంది ఉభయ దేశాలమధ్య టెలిగ్రాముల మార్పిడికి కూడా వీలుంటుంది

మామూలు తపాలా సౌకర్యాలు కూడా 1వ తేదీనుంచి పునరుద్ధరిస్తారు పాకిస్తాన్‌కు మామూలు టెలిఫోన్ చార్జి మొదటి స్థానంలో మూడు నిమిషాలకు 27 రూపాయలు 2.5 జోన్లలో 39 రూపాయలు వుంటుంది

మామూలు టెలిగ్రాం చార్జి మాటకు 1.90 పైసలుంటుంది అర్జెంట్ టెలిగ్రాంకు 2.60 వుంటుంది

సంగ్రహ వార్తలు

తపాలా దొంగలు

న్యూఢిల్లీ, అక్టోబరు 13— ఉత్తరాది పెట్టెలనుంచి ఉత్తరాలను, చెక్కులను, డ్రాఫ్టులను దొంగిలించే ముఠాను ఢిల్లీ పోలీసులు ఎట్టుకున్నారు

ఉత్తరాలు వేసే ఒక పెట్టెనుంచి తపాలాను దొంగిలిస్తుండగా నిన్న రాత్రి గస్తీ తిరుగుతున్న ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆ దుండగులను ఎట్టుకున్నారు ఆ ముఠాకు చెందిన ఒక మోటు త్రాల స్కూటర్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు

టెక్స్‌టైల్ కార్మిక సంఘం విజ్ఞప్తి

అహ్మదాబాద్, అక్టోబర్ 13— అక్రమంగా వస్త్రాలను నిల్వచేసేవారిపై అంతరంగిక భద్రతా చట్టం కింద కఠిన చర్యలు గైకొనాలని అహ్మదాబాద్ మిల్ మజ్దూర్ యూనియన్ ప్రధాని ఇందిరా గాంధిని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించింది.

దేవిస్తాన్ శిఖరం అధిరోహణ

నైనిటాల్, అక్టోబరు 13— నైనిటాల్ పర్వతారోహకుల క్లబ్‌కు చెందిన ఒక బృందం హిమాలయాలలోని 6679 మీటర్ల ఎత్తుగల దేవిస్తాన్ శిఖరాన్ని అధిరోహించినట్టు ఇక్కడికి అందిన టెలిగ్రామ్ వందేశం ద్వారా తెలుస్తున్నది

గాంగ్‌టక్‌లో ప్రశాంత పరిస్థితి

గాంగ్‌టక్ అక్టోబర్ 13— ముఖ్యమంత్రి శ్రీ దోర్జీని నిక్కిండు నిరసనలతో చిన భారత రాజ్యాంగ సవరణను వ్యతిరేకిస్తూ ప్రజాతంత్ర పార్టీ ప్రదర్శనలు జరపడానికి ప్రయత్నించిన సందర్భంలో కొద్ది రోజులవాటు అలముకున్న ఉద్రిక్త వాతావరణం తొలగిపోయి, గాంగ్‌టక్‌లో ప్రశాంత ఎరిస్థితి తిరిగి ఏర్పడింది.

కృష్ణమీనన్ చితాభస్మం సబర్మతిలో నిమజ్జనం

అహ్మదాబాద్, అక్టోబర్ 13—వి. కె. కృష్ణమీనన్ చితాభస్మంలో కొంతభాగాన్ని నిన్న ఇక్కడి సబర్మతీనదిలో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమానికి వందలాది ప్రజలు హాజరయ్యారు గుజరాత్ గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్ సి. సరీన్ చితాభస్మాన్ని నదిలో కలిపారు.

జయప్రకాశ్ పంజాబు పర్యటన

పాట్నా అక్టోబర్ 13— అక్టోబర్ 29 న సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పంజాబు రాష్ట్రంలో పర్యటిస్తారు

తొలుత అనుకున్న కార్యక్రమం ప్రకారం శ్రీ జయప్రకాశ్ అక్టోబర్ 12 న లూధియానా వెళ్ళవలసి వుంది అయితే బీహారులో ఎరిస్థితుల వల్ల అది వాయిదా పడింది

హిందీవిద్యార్థులకు స్టయిఫండ్లు

న్యూఢిల్లీ అక్టోబరు 13— హిందీయేతర కళాశాలకు చెందిన హిందీ విద్యార్థులు ఇతర యూనివర్సిటీలలో తమ రీసెర్చి పని నిర్వహించుకునేందుకు వీలుగా ఒక్కొక్కరికి 310 రూపాయల చొప్పున 20 స్టయిఫండ్లు గ్రాంట్లు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది

కిసింజర్ ప్రతిపాదనకు ఈజిప్ట్ తిరస్కృతి

కయిరో, అక్టోబరు 13—వాషింగ్టన్‌లో ఈజిప్షియన్ విదేశాంగ మంత్రి ఇస్మాయిల్ ఫహ్మితో ద్వైపాక్షిక చర్చలు జరపడానికి అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ చేసిన ప్రతిపాదనను ఈజిప్టు తిరస్కరించినట్టు అధికార విధానాలను ప్రతిఫలించే వార్తాపత్రిక "అల్ అహ్రామ్" నేడు ప్రకటించింది.

ఈ ప్రతిపాదన ఒక సమగ్ర కార్యక్రమంలో భాగమని దాని ప్రకారం అరబ్ ఇజ్రాయెల్ ప్రాంతాలనుంచి ఇజ్రాయెల్ సేనల ఉపసంహరణకు కొత్త చర్చలు తీసుకోవాలని ఈవిధంగా అమెరికన్ రాజధానిలో ఇతర ఎజెంట్లతోకూడా చర్చలు జరపవలసి వుంటుందని ఈ ఎత్రిక తెలియజేసింది.

హెన్రీకిసింజర్ మధ్యఆసియాను సందర్శించి వివిధ రాజ్యాలతో చర్చలు జరపడం మరింత విశ్వాస పాత్రం కాగలదని ఈజిప్టు అభిప్రాయపడుతున్నదని, అమెరికన్ విదేశాంగ మంత్రి తన ప్రయత్నాలను కొనసాగించగలరని కూడా కయిరో విశ్వసిస్తున్నదని ఈ ఎత్రిక స్పష్టంచేసింది

ఇజ్రాయెల్ నాయకులతో కిసింజర్ చర్చలు

జెరూసలెం, అక్టోబర్ 13— ఇజ్రాయెల్ నాయకులతో తాను జరపగల చర్చల ఫలితంగా మధ్యఆసియాకు, ముఖ్యంగా ఇజ్రాయెల్‌కు ప్రయోజనదాయకం కాగల ఒప్పందం కుదరగలదన్న ఆశాభావాన్ని అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ వ్యక్తంచేశారు

కొంతి రాజాత్యంవల్ల ఇజ్రాయెల్ ఇతరులకంటె ఎక్కువగా నష్టపడిందని అయన అన్నారు

డాక్టర్ కిసింజర్ నిన్నరాత్రి జోర్డాన్ నుంచి ఇజ్రాయెల్ చేరుకున్నారు. మధ్య ఆసియాలో శాంతి పునరుద్ధరణకు ఒప్పందాన్ని సాధించే నిమిత్తం తాను తిరిగి జరుపుతున్న కృషిలో నాల్గవ ఘట్టం చర్చలు జరపడానికి డాక్టర్ కిసింజర్ ఇక్కడికి వచ్చారు అయిన ఇంతకుముందు కయిరో డమాస్కస్ అమ్మాన్‌లలో చర్చలు జరిపారు.

కిసింజర్ వ్యతిరేక ప్రదర్శన

కోపోద్రిక్తులైన వందలాది ఇజ్రాయెలీ ప్రదర్శకులు నిన్న అర్థరాత్రి జెరూసలెంలో ప్రధాని రాబిన్ గృహం వెలుపల అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పోలీసు వలయాలను ఛేదించుకొని నిరసన ప్రదర్శన జరిపారు డాక్టర్ కిసింజర్ ఇజ్రాయెల్ ప్రధాని గృహం నుంచి బయలుదేరి వెళ్ళినప్పుడు ఈ అసమ్మతి ప్రదర్శన జరిగింది.

జోర్డాన్ నాయకులతో కిసింజర్ సంభాషణలు

అమ్మాన్ అక్టోబర్ 13— అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ నిన్న హార్బర్ పట్టణమైన అకాబాలో జోర్డాన్ రాజు హుస్సేన్‌తో ఎక్కిమానియా ఎరిస్థితి గురించి చర్చలు జరిపారు ఎక్కిమలోర్డాన్ భవిష్యత్తును గురించిచాడు ప్రధానంగా సంప్రదింపులు జరిపారు.

ఆహార కల్తీ చట్టం అమలులో వర్తకుల ఇబ్బందులు

— ముఖ్యమంత్రికి విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 13— ఆహార కల్తీ నిరోధ చట్టం అమలు సందర్భంగా ముఖ్యంగా సబ్‌స్టాండర్డ్‌ల విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని అంతు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎత్రిస్తూ ఆంధ్రప్రదేశ్ వర్తకుల సంఘం రాష్ట్ర స్థాయి ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలుసుకుని వినతి పత్రం సమర్పించింది

ముఖ్యమంత్రి ఐదు శాఖల బాధితకాలు సావధానంగా విని, రికార్డుచేసిన వినతి అంశాలను దృష్టి పెట్టి పరిష్కరించే ఉచిత మైన చర్యలలో తమకు సహకరించవలసిందిగా వాణిజ్యపరంగా ఆహారపదార్థాలను అమ్మేవారిని కోరారు

అక్రమాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం ఆవశ్యకమని, అయితే అమాయకులు, తెలిసి తప్పులు చేయని వారిపట్ల ఆచరించే ధోరణి మారవలసి వుందని ఆయన అభిప్రాయపడ్డారు

ఆహార కల్తీ చట్టం అమలు సందర్భంగా ఎదురవుతున్న సమస్యలను ఆయన వివరించారు

ఆహార కల్తీ చట్టం అమలు ప్రారంభమైన తరువాత ఆహార పదార్థాల ధరలు పెరిగాయని, ఇందుకు కారణం ఆహార కల్తీ చట్టం అమలు కాకపోవడమేనని ఆయన అన్నారు

ఆహార కల్తీ చట్టం అమలు ప్రారంభమైన తరువాత ఆహార పదార్థాల ధరలు పెరిగాయని, ఇందుకు కారణం ఆహార కల్తీ చట్టం అమలు కాకపోవడమేనని ఆయన అన్నారు

ఆహార కల్తీ చట్టం అమలు ప్రారంభమైన తరువాత ఆహార పదార్థాల ధరలు పెరిగాయని, ఇందుకు కారణం ఆహార కల్తీ చట్టం అమలు కాకపోవడమేనని ఆయన అన్నారు

విజయవాడలో నలుగురు అరెస్టు

షాపులలో దొంగిలించిన వస్తువులు స్వాధీనం

విజయవాడ అక్టోబరు 13— తూర్పు గోదావరి జిల్లాకు చెందిన నలుగురు వ్యక్తులను విజయవాడ టౌన్ నేరాల డిటెక్టివ్ పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ మహ్మద్ హుసేన్ అన్నారు ఉదయం అరెస్టుచేసి, నాలుగు చేల రూపాయలు విలువ చేసే వస్త్రాలు నైలాన్ లేస్ స్టీల్ సామానులు స్వాధీనం చేసుకొన్నారు

అరెస్టులయినవారి పేర్లు వీరాస్వామి పోపూరి ఎసమంగ, ఎంగంతి ఎసబత్తుల వెంకటేశ్వరరావు, బంగారు బాలకృష్ణ ఈ నేరాలు చేసి పలుచోట్ల తిరుగుతూ పోలీసులతో ఒకరు రెండుసార్లు బయటపడి పారిపోయారు వస్త్రాలు దొంగిలించే వారిని గురించి లభించినట్టు తెలుపుచేశారు

విజయవాడ ఎస్ ఎస్ ఎల్ సి పరీక్షలు వ్రాసి ఇంటికి వెళ్ళేటప్పుడు ఇంటర్ విద్యార్థిని ఒకరు ఆకతాయి ఎత్తుడికి అగ్గిపెట్టినట్టు

కిసింజర్ పర్యటనలో ఇజ్రాయెల్ 14 రోజుల పాటు ఆలస్యమైనట్టు ఇజ్రాయెల్ పత్రికలు వ్యాఖ్యానించాయి

అనంతపురంలో దొంగ పోలీసుల అరెస్టు

అనంతపురం అక్టోబర్ 13—బి అనంతయ్య అనే పోలీసు కానిస్టేబుల్ ఎ జహీర్ షా అనే వ్యక్తిని ఎత్తుకెళ్ళి బెదిరించి అరెస్టు చేశారు

అనంతపురం జిల్లా పోలీసు సంస్థలో ఉంటుంది.

కర్ణాటక పి. సి. సి. అధ్యక్ష పదవి

మంత్రి శ్రీ పాటిల్ ఎన్నిక

బెంగుళూరు అక్టోబర్ 13—కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పోటీ రాష్ట్ర ఆహార, అటవీ శాఖల మంత్రి శ్రీ కె హెచ్ పాటిల్ ఎకగ్రీవంగా ఎన్నికైనారు

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటీచేయడానికి రాజీనామా చేసిన ఎం ఎల్ ఎ శ్రీ వి ఎల్ పాటిల్, శ్రీ దేవరాజ్ అర్సు, కేంద్ర మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరియం మంత్రిశేఖర్‌లు జరిపిన రాజీ ప్రయత్నాల ఫలితంగా ఆహార మంత్రి అభ్యర్థిత్వానికి అనుకూలంగా పోటీనుంచి వైదొలగినట్టు శ్రీ పాటిల్ ఆ ప్రభుత్వానికి ఎన్నికల బలపరచింది.

మాజీ మైసూరు మహారాణా శ్రీ జయచామరాజ వడియార్ పాత్రి రక్షణమంత్రి శ్రీ ఎ కె కృష్ణమీనన్‌ల ఆధ్వర్యంలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటీచేయడానికి రాజీనామాలు దాఖలుచేసిన ఎం ఎల్ ఎ శ్రీ వి ఎల్ పాటిల్, శ్రీ దేవరాజ్ అర్సు, కేంద్ర మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరియం మంత్రిశేఖర్‌లు జరిపిన రాజీ ప్రయత్నాల ఫలితంగా ఆహార మంత్రి అభ్యర్థిత్వానికి అనుకూలంగా పోటీనుంచి వైదొలగినట్టు శ్రీ పాటిల్ ఆ ప్రభుత్వానికి ఎన్నికల బలపరచింది.

మునిసిపల్ ఎన్నికలలో పోటీ

తెలంగాణా ప్రజాసమితి నిర్ణయం

హైదరాబాదు అక్టోబరు 13— హైదరాబాదుతోసహా తెలంగాణా ప్రాంతంలో త్వరలో జరగనున్న మునిసిపల్ ఎన్నికలలో సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ బి సత్యనారాయణరెడ్డి నాయకత్వంగల తెలంగాణా ప్రజాసమితి పోటీ చేయడానికి నిశ్చయించింది

నిన్న జరిగిన సమావేశంలో సమితి ఈ నిర్ణయం గైకొన్నది

జంటనగరాలకు స్పెషల్ చక్కెర కోటా

ఈ నెలలో పండుగల దృష్ట్యా ఇవ్వడానికి నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 13— దసరా, రంజాన్ ఎండుగల దృష్ట్యా జంట నగరాలలోని కార్డు హోల్డర్లు, అందరికీ ప్రతి నెలా మామూలుగా ఇచ్చే ఎంబదార్కు అదనంగా ఈ నెలలో ఒక కిలో ఎంబదార అదనంగా ఇస్తాం

రాయచోటి అక్టోబరు 13—ఇక్కడకు వాయవ్యంగా 128 కిలోమీటర్ల దూరంలోవున్న పర్దాల్ పురంలో ఎన్న జరిగిన ప్రేలుడులో సర్‌వాడ్ బ్యాంకి భవనం దెబ్బతినడంతోపాటు ఇద్దరు చనిపోయారు మరి 19 మంది గాయపడినట్టు పాకిస్తాన్ వార్తా సంస్థ తెలియజేసింది

లక్షన్నర లీటర్లకు పైగా నాటుసారా స్వాధీనం

హిమాయత్ సాగర్ సమీప గ్రామంలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు అక్టోబరు 13— గత వారం రోజులలో రెండవ ఎత్తుగడ పోలీసు, ఎక్సయిజ్ అధికారులు సంయుక్తంగా నేడు దాడి జరిపి హిమాయత్ సాగర్ సమీపంలో వున్న ఖిలీఖాను దర్గా గ్రామంలో పెద్ద ఎత్తున నాటుసారా స్వాధీనం చేసుకున్నారు

ఒక లక్ష 16 వేల 690 లీటర్ల సారా రెండు వేల లీటర్ల అరకు, 11 పెట్టెల అమోనియం క్లోరైడ్ ఈ దాడిలో స్వాధీనమయినాయి

హైదరాబాదులో పోలీసు దూకుడు కండంట్ శ్రీ పి. పెద్దారెడ్డి నాయకత్వంలో పోలీసు బృందం నిర్వహించినట్టు గదగ్ వార్త.

80 మంది పోలీసులు, ఎక్సయిజ్ డిప్యూటీ కమిషనరు శ్రీ ఎం ఇ రెడ్డి నాయకత్వంలో 70 మంది ఎక్సయిజ్ సిబ్బంది సంయుక్తంగా ఈ రోజు తెల్లవారుఝామున సుమారు 60 ఇళ్ళను సోదాచేసి ఈ సరుకును స్వాధీనపరచుకున్నారు

ఈ సందర్భంగా 15 కేసులు నమోదు చేసుకున్నారు

వైద్యవృత్తిలో వున్న వారందరికీ ప్రవర్తన ఎడుమవళి రూపొందించాలని కర్ణాటక ఆరోగ్య మంత్రి శ్రీ హెచ్ సిద్ధి వీరప్ప సూచించినట్టు గదగ్ వార్త.

విశాఖపట్నానికి ముఖ్యమంత్రి రాక

విశాఖపట్నం అక్టోబర్ 13— ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చినప్పుడు జిల్లా కలెక్టర్, కొందరు మంత్రులు ఆయనకు స్వాగతం పలికారు

ఉక్కు కర్మాగారం పిఎంలో కాసేపు సభ్యుడు శ్రీ పి సన్యాసిరావు ముఖ్యమంత్రికి ఒకమెమొరాండం సమర్పించారు.

వచ్చే పార్లమెంటు సమావేశంలో ఈ అంశం పార్లమెంటు చేయగలిగిన ముఖ్యమంత్రి అన్నారు

ఉక్కు కర్మాగారం నిర్మాణం వల్ల నిర్వాసితులైన వారికి ఒక్కొక్క కుటుంబానికి అయిదు వందల రూపాయల చొప్పున నష్ట పరిహారం చెల్లించడం జరుగగలదని ఆయన చెప్పారు

ఇంకా పెక్కు సమస్యలు ముఖ్యమంత్రికి మెమొరాండాలు సమర్పించాయి.

1974 అక్టోబర్ 14 సోమవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర
నిజ భాద్రపద బహుళ చతుర్థశి
చతుర్థశి. రా॥ 8-01
ఉత్తరాభాద్ర: సా॥ 11-33
వర్జ్యం. రా॥ 7-39 నుంచి 9-12 వరకు
* * *
1974 అక్టోబర్ 15 మంగళవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర
నిజ భాద్రపద బహుళ అమావాస్య
అమావాస్య: సా॥ 6-15
హస్త ఉ॥ 10-32
వర్జ్యం: సా॥ 6-16 నుంచి 7-49 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

అస్సాం మంత్రివర్గం విస్తరణ

కొత్తగా 12 మందికి స్థానం

గౌహతి, అక్టోబరు 12— అస్సాం ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి సిన్హా నేడు మంత్రివర్గ సభ్యుల సంఖ్యను దాదాపు రెట్టింపుచేశారు. నేడు తన మంత్రి వర్గంలో కొత్తగా 12 మందిని —అయిదుగురు క్యాబినెట్ మంత్రులు, ఆరుగురు స్టేట్ మంత్రులు, ఒక ఉపమంత్రి — చేర్చుకొన్నారు.

దీనితో అస్సాం మంత్రుల సంఖ్య 13 నుంచి 25 కు పెరిగింది. వీరిలో 16 మంది క్యాబినెట్ మంత్రులు, ఎనిమిది మంది స్టేట్ మంత్రులుకాగా, ఒకరు ఉపమంత్రి. కొన్ని ప్రధానమైన పోర్టు ఫోలియోల పునర్విభజన కూడా జరిగింది.

అమెరికానుంచి ప్రత్తి దిగుమతికి అవకాశాలు

న్యూయార్క్‌లో మంత్రి శ్రీ ఛటోపాధ్యాయ వెల్లడి

న్యూయార్క్, అక్టోబరు 13— ఇండియా తనకు కావలసిన [illegible] రకం ప్రత్తి అవసరాలలో కొంత భాగాన్ని అమెరికా నుంచి దిగుమతి చేసుకోవచ్చు. వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. ఛటోపాధ్యాయ ఈ విషయాన్ని ఇక్కడ వెల్లడించారు. అంతకుముందు అయన అమెరికా వాణిజ్య మంత్రి ఫ్రెడెరిక్ డెంట్‌తో ఈ విషయంపై గత శుక్రవారం వాషింగ్టన్‌లో చర్చలు జరిపారు

ఇండియాకు నాలుగు లక్షల ప్రత్తి బేళ్ళ అవసరం వుంది దీనిలో కొంత రహస్యంగా రూపాయి చెల్లింపు పద్ధతిపై దిగుమతి చేసుకోవడం జరుగుతున్నది. మిగిలిన అవసరాన్ని అమెరికానుంచి దిగుమతి చేసుకుంటారు.

దిగుమతులు ఎంత మేరకు, ఏ పద్ధతులలో చేసుకోవాలన్న విషయం తర్వాత నిర్ణయిస్తారు. అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజరు తనెలఖరున ఇండియాలో పర్యటించే సందర్భంగా ఈ విషయంపై కూడా చర్చలు జరుగుతాయి.

ఇండియాలో ఇంధనం, ఆహార పరిస్థితి గురించి కూడా శ్రీ ఛటోపాధ్యాయ, డెంట్‌తో లాంఛనప్రాయంగా చర్చించారు.

చర్చలలో మంత్రిరోపాటు వాణిజ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వై. టి. షా కూడా పాల్గొన్నారు.

ఇండియా, అమెరికాల మధ్య వాణిజ్య సంబంధాలు విస్తరించేసే విషయం చూసేందుకు ఉభయదేశాల ప్రతినిధులతో కూడిన సబ్‌కమిషన్ ఏర్పాటుకానున్నట్టు శ్రీ ఛటోపాధ్యాయ చెప్పారు. కిసింజర్ ఇండియా పర్యటన సందర్భంగా ప్రకటించనున్న సంయుక్త ద్వైపాక్షిక సంఘానికి ఈ ఉపసంఘం అనుబంధంగా వుంటుంది.

ఇదే విధమైన ఏర్పాట్లు బ్రిటన్‌తో కూడా జరుగుతాయి.

ఇండియాకు అమెరికా ఋణం

వాషింగ్టన్, అక్టోబర్ 13—ఇండియా అమెరికాకు ఈ సంవత్సరం చెల్లించవలసిన 4.50 కోట్ల డాలర్ల ఋణాన్ని ముందు అనుకున్న గడువు తర్వాత చెల్లించే అవకాశాన్ని ఇవ్వడానికి అమెరికా విదేశాంగ శాఖ సిద్ధపడుతున్నది. ఈ విషయాన్ని సెనెటర్ హారీ బర్డ్ తెలిపారు.

రెండు చిట్‌ఫండ్ కంపెనీల డైరెక్టర్ల అరెస్టు

బెల్లూరు, అక్టోబర్ 13 — మూడు లక్షల రూపాయల మేరకు నిధులు దుర్వినియోగం చేశారన్న కొందరు డిపాజిటర్ల ఫిర్యాదుల ఫలితంగా రెండు చిట్‌ఫండ్ కంపెనీలకు చెందిన 11 మంది డైరెక్టర్లను పోలీసులు నిన్న అరెస్టుచేశారు.

అక్టోబర్ రెండు నుంచి ఆ రెండు కంపెనీలు మూసివేశారు.

నిర్ణీత రోజున డబ్బు తీసుకొనడానికి వెళ్ళిన డిపాజిటర్లు కంపెనీలు మూసివేసున్నట్లుగా పేర్కొంటూ బయటకట్టిన నోటీసు బోర్డును చూసి విభ్రాంతులయ్యారు.

ఇండోర్‌లో 1.75 లక్షల కాగితం స్వాధీనం

ఇండోర్, అక్టోబర్ 12—ఒక కాగితం వ్యాపారసంస్థ గిడ్డంగినుంచి ఆహారం, సివిల్ సప్లయిస్‌శాఖ అధికారులు నేడిక్కడ 1.75 లక్షల రూపాయల విలువగల కాగితం స్వాధీనం చేసుకున్నారు.

కరూరు నుంచి పన్నెండు కిలోమీటర్ల దూరంలో వున్న ఒక గ్రామం వద్ద అక్టోబర్ పన్నెండవ తేదీన ఒక బస్సు బోల్తా పడగా దానిలో ప్రయాణం చేస్తున్న మధురై జిల్లాకు చెందిన 42 మంది రెవిన్యూ ఉద్యోగులు గాయపడినట్టు మదురై వార్త.

ఆర్.టి.సి.పై ధరల పెరుగుదల ప్రభావం

జనరల్ మేనేజర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 13— ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చారిత్రక ధరల రెట్టింపు అయినందున, ఈ సంవత్సరం ఆర్. టి. సి.కి 1.25 కోట్ల రూపాయలు అదనపు వ్యయం అవుతుందని జనరల్ మేనేజర్ శ్రీ అజిత్ సింగ్ మొన్న ఇక్కడ చెప్పారు.

మూడు నెలలలో బస్సు ఒక్కంటి ధర సుమారు 18 వేల రూపాయలు పెరగడ మంటే సంవత్సరానికి అదనంగా 1.8 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం జూన్‌లో చార్జీల సవరణ తరువాత ఆర్.టి.సి. ఆర్థిక పరిస్థితిపై ధరల పెరుగుదల ప్రభావాన్ని సమీక్షిస్తూ, ఊహించని ధరల పెరుగుదలవల్ల ఈఆర్థిక సంవత్సరం మిగిలిన కాలంలో 2.7 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చు అవుతుందని శ్రీ అజిత్‌సింగ్ చెప్పారు.

గత జూన్‌నెల నుంచి పైన్ల ధరలు రెండుసార్లు పెరిగాయని, ఇందువల్ల ఈ ఆర్థిక సంవత్సరంలో కార్పొరేషన్‌పై 57 లక్షల రూపాయలు అదనపు భారం పడుతుందని ఆయన వివరించారు. సంవత్సరానికి ఇది 70 లక్షలు ఉంటుందని ఆయన అన్నారు.

విడిభాగాలు, ఇతర అత్యవసర సరుకుల ధరలు సప్లిమెంటరీ బడ్జెటు తరువాత 25 శాతం పెరిగాయి. ఇందువల్ల 66 లక్షల రూపాయల అదనపుభారం ఎదురుతుంది.

డీజిల్ ఆయిల్, లూబ్రికెంట్స్ ధరల పెరుగుదలవల్ల కూడా కార్పొరేషన్‌పై అదనపుభారం పడింది. ఇందువల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 21 లక్షల రూపాయల అదనపువ్యయం అవుతుందని ఆయన వివరించారు.

డిసెంబరు 30 లోపుగా మూడవ వేజ్ బోర్డు

భారతీయ వర్కింగ్ జర్నలిస్టుల మహాసభ విజ్ఞప్తి

పూనా అక్టోబరు 12—వర్కింగ్ జర్నలిస్టులకు డిసెంబరు 30 వ తేదీలోపల తుది తీర్పునివ్వడం నిర్ణయం సంహాన్ని ఏర్పాటు చేయాలని భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. ఆ సంఘం ఏర్పడిన మూడు నెలల లోపల తక్షణ సహాయంపై తాత్కాలిక నివేదిక సమర్పించాలని స్పష్టమైన ఆదేశం ఇవ్వాలని కూడా కోరింది.

సమాఖ్య వార్షిక మహాసభ నేడిక్కడ ముగిసింది

ఆ తేదీలోపల అటువంటి బోర్డు ఏర్పాటు చేయకపోతే, ప్రత్యక్ష చర్యకు దళవారీ కార్యక్రమం రూపొందించడానికి మహాసభ కార్యవర్గానికి అధికారం ఇచ్చింది.

15 వ కార్మిక సభ చేసిన సిఫారసులను ప్రభుత్వ దృష్టికి మహాసభ తీసుకొచ్చింది.

భారతీయ పత్రికలలో గుత్తాధిపత్యం అరికట్టడానికి, బ్రిటిష్ లేబర్ పార్టీ ఉపసంఘం చేసిన సిఫారసుల పద్ధతిలో ప్రభుత్వం జోక్యం కలిగించుకోవాలని మరొక తీర్మానంలో సూచించారు.

అవసరమైతే, ఇందుకు తగిన విధంగా రాజ్యాంగ సవరణచేసి చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.

పత్రికా యాజమాన్యం వికేంద్రీకరణ అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి మహాసభ తీసుకొచ్చింది. వార్తా సంస్థలను ఎట్టి జాప్యం చేయకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని మరొక తీర్మానంలో పునరుద్ఘాటించారు.

సూచన కార్యవర్గం

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. బి కోల్హే మరొక పర్యాయం కేంద్ర మంత్రివర్గ పునర్నిర్మాణం వార్త

అధికారవర్గాల ఖండన

న్యూఢిల్లీ, అక్టోబరు 12— కేంద్ర మంత్రివర్గాన్ని త్వరలో మరొకసారి పునర్నిర్మాణం చేయబడుతుందని వచ్చిన వార్తలు అధికారవర్గాలు నేడు ఖండించాయి.

అయితే, జాతీయ స్థాయిలో ఒకరిద్దరి నియామకం త్వరలో జరగబోవునని ఆ వర్గాలు తెలియజేశాయి.

నిత్యావసర వస్తువుల వ్యవహారాల మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసే ప్రతిపాదన లేవనిహిడా ఆ వర్గాలు తెలియజేశాయి.

డిసెంబర్‌లో ప్రధాని ఇందిర ఢాకా సందర్శన

ఢాకా, అక్టోబర్ 12— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ డిసెంబర్ మొదటివారంలో ఢాకా సందర్శించవచ్చునని నేడిక్కడ అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

ఈ పర్యటన సందర్భంలో ఆమె బంగ్లా ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్‌తో ద్వైపాక్షిక సమస్యల గురించి చర్చిస్తారని, ఉపఖండం సమస్యల గురించి సమీక్షించగలరని ఆ వర్గాలవారు చెప్పారు.

పరస్పరాంగీకార సమస్యలు వీరిద్దరూ ఒక పరిష్కారం కనుగొనగలరని కూడా అనుకుంటున్నారు.

త్వరలో ఇండో - అమెరికన్ జాయింట్ కమిషన్

—శ్రీ టి.ఎన్. కౌల్ వెల్లడి

చండీఘర్, అక్టోబర్ 12— త్వరలో ఇండో—అమెరికన్ జాయింట్ కమిషన్ ఏర్పాటు చేయవచ్చునని అమెరికాలోని భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ నేడు సూచన ప్రాయంగా తెలియజేశారు.

అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ కిసింజర్ ఇండియా పర్యటన సందర్భంలో ఈ మేరకు నిర్ణయం జరగవచ్చునని ఆయన అన్నారు.

ఇక్కడ మెడికల్ ఎడ్యుకేషన్ పోస్టు గ్రాడ్యుయేట్ సంస్థలో ఇండో — అమెరికా సంబంధాల గురించి ప్రసంగిస్తూ శ్రీ కౌల్ పై విధంగా చెప్పారు.

ఈ కమిషన్ ఏర్పడితే వాణిజ్యం, శాస్త్రీయ, సాంకేతిక, విద్యా, సాంస్కృతిక రంగాలలో రెండు దేశాలు మరింత సహకరించుకొనడానికి అవకాశమేర్పడగలదని శ్రీ కౌల్ తెలియజేశారు.

సోవియెట్ యూనియన్, ఇరాన్, ఫ్రాన్సు, జర్మనీ, బ్రిటన్‌లతోసహా 30 దేశాలలో ఇండియా అట్టి జాయింట్ కమిషన్‌లు ఏర్పాటు చేసుకొన్నది.

అమెరికన్ కాంగ్రెసు వాణిజ్య బిల్లును ఆమోదించడంతో ఇండియాలో అమెరికా వాణిజ్యం రెట్టింపు కాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

కిసింజర్ ఇండియా పర్యటన రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత అభివృద్ధి చెందడానికి తోడ్పడగలదని అయన తెలియజేశారు.

ఇనుము, ఉక్కు దొంగచాటుగా విక్రయం

సింగరేణికాలరీ యాజమాన్యం అలసత్వం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 13— సింగరేణి కార్మికుల కంపెనీకి చెందిన వేల టన్నుల ఇనుము, ఉక్కు దొంగచాటుగా అమ్ముడయిపోయినట్టు పోలీసులు కనుగొని నాలుగు చోట్లలో అవుతున్న కాలరీ యాజమాన్యం తమకేమీ పట్టనట్టు ప్రవర్తిస్తున్నదని తెలిసింది.

ఒక ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ ఉద్యోగి కాలరీ ఇనుము, ఉక్కు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్న ఉదంతం మొన్న వెలుగులోకి వచ్చినప్పుడు పోలీసులు లక్షల రూపాయల విలువగల సామానును వివిధ ప్రాంతాలలో పట్టుకున్నారు.

రైల్వే సామానేకాక, పరిశ్రమల శాఖ కేటాయించిన ఇనుము, ఉక్కు కూడా మరుగు ఇరవై కర్మాగారాలవారు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్నారని తెలిసింది. అయినా, రైల్వే శాఖ కాని, ఉక్కు, ఇనుము కంట్రోలర్‌గాని, పరిశ్రమల శాఖాధికారులుగాని సమర్థంగా తోక్యం కలుగజేసుకోవలేదు. అక్రమ నిల్వలు వెలికితీసి తూకాలు వేయించి వాటికి కావలా కాసేందుకు ఈ అయిదారు రోజులుగా నానా ఇబ్బంది పడుతున్న పోలీసు అధికారులు, సిబ్బంది కాలరీ పరిశ్రమల శాఖ, ఉక్కు, ఇనుము శాఖ అధికారుల నిర్లక్ష్య ప్రవర్తనకు నొచ్చుకుంటున్నారని తెలిసింది.

అక్రమంగా కొనుగోలు చేసిన నేరస్తులని ఆరోపింపబడిన వ్యక్తులలో ఒకరు సంపన్నుడైన బ్యాంకర్ అనే విషయం పరిగణనలోకి తీసుకుంటే, కాలరీ ఉద్యోగులలో ఉన్నత స్థాయివారికే అతనితో అక్రమ లావాదేవీలు వుండవచ్చునని, అందరూ కుమ్మక్కయి ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ ఏజంటుని వాడుకుని వుంటారని భావిస్తున్నాడు.

ఈలోగా, గతరాత్రి పోలీసులు వావున వల్లి ప్రాంతంలో మర్రి గోపాలరెడ్డి అనే వ్యక్తి ఆవరణనుంచి కూడా సుమారు వంద టన్నులు దొంగచాటుగా దాచివున్న ఉక్కు, ఇనుమును స్వాధీనం చేసుకున్నారని తెలిసింది.

చేనేత కార్మికులకు ఆర్థిక సహాయ సంస్థ

శ్రీ కె. వి. కేశవులు వెల్లడి

("ఆంధ్రజ్యోతి' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 13 — చేనేత పరిశ్రమ శీఘ్రగతిని అభివృద్ధి చెందడానికి చేనేత కార్మికులకు ఆర్థిక సహాయ సంస్థ ఏర్పాటుచేసే విషయం ప్రభుత్వం ఆలోచనలో కలదని చేనేత శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు వెల్లడించారు.

తన గౌరవార్థం ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ అట్టి సంస్థ వర్కింగ్ క్యాపిటల్‌కు సహాయకారి కాగలదని ఆయన అన్నారు.

చేనేత పరిశ్రమలో పనిచేస్తున్నవారికి కనీస వేతనాలు నిర్ణయించే నిమిత్తం ఒక శాసనాన్ని డిసెంబర్‌లో ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశంలో ప్రతిపాదించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

మరమగ్గాల పరిశ్రమ అభివృద్ధికి కోటి రూపాయలు గ్రాంటుగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ఆయన వెల్లడించారు.

సభకు మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతవహించారు. "హైకో" అధ్యక్షుడు శ్రీ బి. శ్రీరాములు అతిథులకు స్వాగతం చెప్పారు.

ఇండియన్ మెడికల్ కౌన్సిల్ కోయంబత్తూరు మెడికల్ కాలేజీకి గుర్తింపును నిలుపుదల చేసినట్టు మదురై వార్త.

హైకోర్టు హక్కులపై సుప్రీంకోర్టు వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 12—తన తొలి తీర్పును మూర్చే హక్కు హైకోర్టులకు వుందని సుప్రీంకోర్టు నేడు తీర్పు ఇచ్చింది.

కలకత్తా హైకోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ న్యాయ వ్యవహారాల సూపరింటెండెంట్. రిమెంబరెన్సర్ చేసిన అప్పీలునుత్రోసిపుచ్చుతూ సుప్రీం కోర్టు ఈ తీర్పు ఇచ్చింది.

రైలు ఇంజనుతో జీవుడి

ఒకని మృతి; మరి ఇద్దరికి గాయాలు

హైదరాబాదు, అక్టోబర్ 13— సింగరేణి గనుల సంస్థకు చెందిన అధికారులు ప్రయాణిస్తున్న జీపు. కాపలాలేని లెవెల్ క్రాసింగ్ వద్ద ఒక పైలట్ ఇంజనుకు డీకొన్న సంఘటనలో ఒకరు చనిపోయారు. ఇరువురు గాయపడ్డారు. మైనింగ్ యార్డులో ఈ దుర్ఘటన సంభవించినట్టు అలస్యంగా అందిన సమాచారం తెలుపుతున్నది.

గాయపడినవారిని సింగరేణి గనుల సంస్థ ఆసుపత్రిలో చేర్చారు.

ఆరు లక్షల విలువైన గుప్తధనం పట్టివేత

రాజమండ్రి, అనకాపల్లి, నర్సీపట్నం, విశాఖలలో రాబడిపన్ను అధికారుల దాడులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, అక్టోబర్ 13—అదాయం పన్నుశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ సరోజ్ కుమార్ పర్యవేక్షణలో రాబడిపన్ను శాఖ అధికారులు గత మూడురోజులుగా రాజమండ్రి, అనకాపల్లి, నర్సీపట్నం, విశాఖపట్నాలలో దాడులుజరిపి, లెక్కలలోనికిరాని పెట్టుబడులు, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ అరు లక్షల రూపాయలు.

రాజమండ్రిలో అధికారులు ఒక వడ్డీ వ్యాపారి ఇంటిపై దాడిజరిపి నగలు, నగదు రూపంలోవున్న లక్షన్నర రూపాయల గుప్త ధనాన్ని పట్టుకున్నారు. నర్సీపట్నంలో వడ్డీ వ్యాపారి ఇంటిపై జరిగినదాడిలో లెక్కలలోకిరాని 1.25 లక్షల రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అలాగే అనకాపల్లిలో 75 వేల రూపాయల విలువైన లెక్కలలోనికిరాని పెట్టుబడులను అధికారులు కనుగొన్నారు. విశాఖపట్నంలో అధికారులు నిన్న సంపన్నుల గృహాలపై దాడులు జరిపి మూడు లక్షల రూపాయల గుప్త ధనాన్ని పట్టుకున్నారు.

విజిలెన్స్ శాఖ దాడులు

విశాఖ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. రామారావు, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చంద్రశేఖర రెడ్డి సహాయంతో కోట సందరమూర్ దురాగంపై దాడిచేసి 17 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఆహార ధాన్యాల వర్తకులు లైసెన్సింగ్ చట్టం నిబంధనలు ఉల్లంఘించినట్టు అతనిపై ఆరోపణచేశారు.

మరొక దాడిలో విజిలెన్స్ సిబ్బంది, పి. సుబ్బిఅక్కయ్య దురాణంపై దాడిచేసి 15 క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం చేసుకున్నారు.

పై ఇద్దరు వర్తకులను అరెస్టుచేయడం జరిగింది.

దొంగరు ఆరు నెలల శిక్ష

ఫస్ట్ అడిషనల్ జుడిషియల్ మజిస్ట్రేట్ శ్రీ కె. శ్రీహరిరావు, స్మగ్లర్ పైర్లు దొంగిలించిన నేరానికి కె. సూర్యప్రకాశరావుకు ఆరు నెలల కఠిన శిక్ష విధించారు. వన్‌టౌన్ కెఎంసబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. దివాకర్ కేసును దర్యాప్తు చేశారు.

కెలక్కరాయ్‌లో మహ్మద్ తంబి అరెస్ట్

మదురై, అక్టోబరు 13— రామనాథపురం స్పెషల్ బ్రాంచి పోలీసులు కెలక్కరాయ్‌కి చెందిన మహ్మద్ తంబిని ఎమర్జెన్సీ చట్టం క్రింద నేడు అరెస్టు చేశారు.

మహ్మద్ తంబి విదేశీ మారకద్రవ్యం నిబంధనలలో వున్నట్టు పోలీసులుతెల్పారు. స్మగ్లింగ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న అరెస్టులలో కెలక్కరాయ్ నుంచి అరెస్టయిన వారిలో ఇతడు ఆరవ వ్యక్తి.

హైదరాబాద్‌లోని రామకృష్ణ విద్యాలయంలో ప్రార్థనాగీతం ఆలపిస్తున్న బాల బాలికలు

శ్రీ రామకృష్ణ విద్యాలయం

నూతన విద్యా విధానానికి ఆశారేఖ

సికింద్రాబాద్ రైలు స్టేషన్‌కు వరిమైళ్ళ దూరాన గల సైనికపురిలో విశాల హైదరాబాదంలో నూతనంగా నిర్మించిన నాలుగు గదుల చిన్న భవనంలో ప్రత్యేకంగా నిర్మించిన ఒక ప్రాథమికోన్నత పాఠశాల ఈ మధ్య ఒక ఉత్సవం జరిగింది.

కార్యక్రమం చెప్పుకోదగినంత వార్తలు సంపాదించినంత ముఖ్యమైనదికాదని పత్రికా విలేకరులు కాని, పత్రికల ఫోటోగ్రాఫర్లు కాని రాలేదు. ఈ విలేకరి, మరొక విలేకరి మధ్యాహ్నాలవంటి తెల్లటి దుస్తులు ధరించి అక్కడక్కడ నిల్చున్న పైసేకులు పైగలలో చూపిన దారి అనుసరించి అప్పుడే ఉత్సవ ప్రాంతానికి చేరుకున్నారు.

పదవీ విరమణ చేసిన అనేకమంది ఉన్నతాధికారులు, పిలుపుపు నగర ప్రముఖులు—ఆ నెలవు రోజున, కుటుంబ సమేతంగా అక్కడ లభిసురై ముఖ్య అతిథుల కోసం ఎదురుచూడడం, వందల వాహనాలు ప్రక్కన నిల్చుని వుండడం గమనించి—ఇంత చిన్న ఉత్సవానికి-చిన్న పాఠశాల భవనం ప్రారంభోత్సవానికి - ఏమిటి ఈ హడావిడి.వేలం వెర్రి అని భావించాం.

ముందు వరుసలో ఆ ముందు పాఠశాల పువ్వయి పండి అయిదారు సంవత్సరాల పనికందులు కూర్చుని వున్నారు. మధ్యన అక్కడక్కడ కొందరు యువతులు కూర్చున్నారు. ఇంగ్లీషుభాషలో పాపల గుసగుసలు శబ్దంగా వుండవని యువతులు ఇంగ్లీషులోనే పిల్లలను మందలించడం గమనించి, ఇదంతా ఇంగ్లీషు మీడియం స్కూలు గొడవ కావచ్చుననుకున్నాం. విద్యామంత్రి రాకతో కార్యక్రమం ప్రారంభం కాగానే అరుగురు పనిపాపలు వేదికవద్దకువెళ్ళి...గురుబ్రహ్మ గురు... అంటూ ప్రారంభించి సంస్కృతంలో రెండు ప్రార్థన గీతాలను లయగా యుక్తంగా ఎంతో శ్రావ్యంగా సామూహికంగా పాడి "మార్చ్" చేస్తున్న శుభిత పైవిధులపై వేదికనుంచి కదిలివెళ్ళి తమ స్థానాలలో కూర్చున్నారు. కార్యక్రమం మొగియడంతోడా పాపల గీతాలాపనతోనే జరిగింది అసలు విషయం అప్పుడు మాకు తెలిసింది. ఈ బాలలు మెట్రిక్ పూర్తి అయ్యేవరకు గీత,తదితర గ్రంథాల పఠనం పూర్తి చేయనున్నారు.

1962లో సాంఘికవిజ్ఞానందు శతవారికో త్సవాల సందర్భంలో నగరంలో ప్రముఖులతో సంఘం ఏర్పడింది. మేధావి, సుప్రసిద్ధ దేశభక్తుడు, దేశదేశాలలో మాతృభూమి కీర్తి ప్రతిష్ఠలను పెంపొందించి ఈ దేశ సంస్కృతీ ప్రాభవాల సువాసనలను వెదజల్లిన మహాపురుషుడు వివేకానందుని స్మృత్యర్థం ఒక గురుకుల పాఠశాలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటుచేసి, అనుపత్రి నిర్మాణానికి ఎకరం రూపొందించారు.

డిఫెన్స్ కాలనీలో వుండే ఎంజినీయరైన యాభై మంది దైవ్యులు ఈ అనుపత్రిలో స్వచ్ఛందంగా ఎనిచేయడానికి సంసిద్ధతను వ్యక్తపరచినందున ఆ ప్రాంతం చుట్టూ వుండే 18 గ్రామాలకు చెందిన యాభై వేల మంది ప్రజలకు ఈ ఆస్పత్రివల్ల ప్రయోజనం చేకూరగలదని భావించడం జరుగుతున్నది.

పేదలకు వైద్య సౌకర్యం కల్పించడానికి ఒక అనుపత్రి కూడా నిర్మించాలని వారు సంకల్పించారు. సంకల్పం ఎంత స్థిరమైనదైనా దానిని అమలు జరపడానికి ఎన్నో అవాంతరాలు అడ్డువచ్చాయి. వాటిలో భారత-చైనా, భారత-పాకిస్తాన్ యుద్ధాలు పేర్కొనదగిన అవాంతరాలు.

శత జయంతి ఉత్సవ సంఘంవారు తర్వాత నాలుగైదు సంవత్సరాలలో సైనిక దళాల కాలనీ ప్రాంతంలో 25 ఎకరాల స్థలాన్ని సేకరించి ప్రభుత్వం నుంచి రెండు వాయిదాలలో లక్ష రూపాయల విరాళం, ప్రయివేటుగా మరొక లక్ష రూపాయల విరాళం, 13 వేల రూపాయల విలువగల పాఠశాల ఎరికరాలు సేకరించారు.

ఎస్పీపు బెంగాల్ బేలూరులోని రామకృష్ణ మఠాధిపతి పటల సలహా మేరకు 1973 శ్రీ రామకృష్ణ విద్యాలయం పేరుతో ఒక సంస్థను విడిగా ఏర్పాటుచేసి తమ కార్యక్రమం ఆరంభించారు.

మూడు వందలమంది విద్యార్థులకు సరిపడ అత్యవసర కళాశాలను, అటుల పైదానానికి, గ్రంథాలయానికి, సమావేశ మందిరాలకు, ప్రార్థనా మందిరాలకు మొత్తం 55 లక్షల రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేశారు.

ఇదికాక రక్షణదళాల కాలనీకి ఎదురుగా మరొక అరు ఎకరాలు—ఎత్తుగావున్న స్థలాన్నిసంపాదించారు. ఈస్థలంలో పన్నెండు వందల లక్షల ప్రయత్నంతో 25 పడకల సౌకర్యంవున్నదే సర్వజనుడుపాయాల ఆధునిక ఆసుపత్రి నిర్మించడానికి సంకల్పించారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన ప్రణాళిక రూపొందించడం జరుగుతున్నది.

రాజధాని లేఖ

ఎస్పీపు బెంగాల్. తమిళనాడు మరికొన్ని రాష్ట్రాలలో రామకృష్ణ విద్యాలయాలు వున్నప్పటికి ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇదే తొలి ప్రయత్నం— ప్రశంసనీయతగు ప్రయత్నం.

ఈ కార్యక్రమం రూపుసంతరించుకొనడానికి సైనిక, సివిల్ రిటైర్డు అధికారులు ఎంతో దీక్షతో పనిచేశారు కేవలం సైనికులే మొత్తం యాభై వేలకు పైగా విరాళాలు ఇచ్చారు.

మాజీ ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ జి.సి.ఎస్. అధికారి శ్రీ ఎం. పి. సాయ్, రిటైర్డ్ బ్రిగేడియర్ శ్రీ ఎం. కె. రావు తమ పలుకుబడిని ఉపయోగించి మొక్కవోని దీక్షతో రామకృష్ణ విద్యాలయ ఆశయ సాధనకు చేస్తున్న కృషిని శ్రద్ధగా గమనిస్తే, వీరు అనుకున్న దానికంటే ముందుగానే, అశించిన దానికంటే ఎక్కువగానే సాధించగలరనే విశ్వాసం కలుగుతుంది.

పెద్ద మెట్రోలలో విరాళాలు సేకరించడమే కాక పిపేకానందుడు, శ్రీరామకృష్ణ పరమహంస కొమ్మలురల మెటల్ ఫ్యాక్టరీ రూపాయికొకటి చొప్పున అమ్మి కూడా విరాళాలు సంపాదిస్తున్నారు స్థానికంగా వున్న అనేక పరిశ్రమల యజమానులు అప్పుడే ఈ ఫ్యాక్టరీలు అమ్మించి వేలకు వేల రూపాయలు వసూలు చేయడానికి ముందుకు వచ్చారు. అందువల్ల, చిత్తశుద్ధి, పట్టుదల వుంటే సాధించలేనిది కార్యమంటూ వుండదనే మాట నిజమని చేస్తున్న శ్రీ వివేకానంద విద్యాసమితి వారు ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే సూతన విద్యావిధానాన్ని క్రమశిక్షణను అచరణలో చూపనున్నారు.

—ఆదిరాజు

మంత్రిత్వశాఖల మార్పులు: రాష్ట్రపతి ఉత్తర్వు

న్యూఢిల్లీ, అక్టోబర్ 12 — మంత్రివర్గ పునర్నిర్మాణం తరువాత మంత్రిత్వశాఖల పునర్వ్యవస్థీకరణ జరిగింది గ్రామీణ అభివృద్ధిశాఖ ఇరిగేషన్ శాఖలోసహా అయిదు శాఖలను వ్యవసాయ, ఇరిగేషన్ మంత్రిత్వశాఖ కిందకు తీసుకొచ్చారు.

కొత్తగా ఏర్పాటుచేసిన ఎనర్జీ శాఖ కింద విద్యుత్ విభాగం, బొగ్గువిభాగం వుంటాయి.

ఇంతవరకు పారిశ్రామికాభివృద్ధి శాఖ నిర్వహిస్తున్న అన్ని అంశాలను, భారీ పరిశ్రమల శాఖ నిర్వహిస్తున్న అన్ని అంశాలను ఇప్పుడు పరిశ్రమలు సివిల్ సప్లయిస్ శాఖ నిర్వహిస్తుంది.

ఈ మార్పులు అమలులోకి రావడానికి వీలుగా బుజినెస్ రూల్స్ కేటాయింపును సవరిస్తూ రాష్ట్రపతి గత రాత్రి ఒక ఉత్తర్వు జారీచేశారు.

ఆ ఉత్తర్వులోని ముఖ్యవిశేషాలు

వ్యవసాయ ఇరిగేషన్ మంత్రిత్వ శాఖలో అయిదు శాఖలు ఉంటాయి వ్యవసాయ శాఖ ఆహార శాఖ గ్రామీణ అభివృద్ధిశాఖ, వ్యవసాయ పరిశోధన, విద్యా శాఖ, ఇరిగేషన్ శాఖ ఉంటాయి.

కొత్త ఇరిగేషన్ శాఖ లోగడ ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ నిర్వహించిన అన్ని అంశాలను నిర్వహిస్తుంది.

కొత్త గ్రామీణ అభివృద్ధిశాఖ పూర్వపు సమాజ వికాసశాఖ నిర్వహించిన అన్ని విషయాలతో పాటు వ్యవసాయ పరపతి, సహకారం, వ్యవసాయ సరుకుల మార్కెటింగ్, ఎంటల ఎటువుల ఇన్సూరెన్స్ విషయాలుకూడా చూస్తుంది. వీటినన్నిటిని

సగంలో ఆగిన చిన్న నీటి పారుదల పథకాలు

మూడేండ్లలో పూర్తిచేయగలమని శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, అక్టోబరు 13— రాష్ట్రంలో, మధ్యలో ఎని నిల్చిపోయిన చిన్న నీటి పారుదల పథకాలు 1977 వ సంవత్సరంలోగా పూర్తి చేయగలమని చిన్న నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి నిన్న ఇక్కడ ప్రకటించారు.

జిల్లా నీటిపారుదల విషయాల సహకార సభలో, జిల్లాలో చిన్న నీటి పారుదల పథకాలు త్వరితంగా పూర్తిచేయాలని రైతు ప్రతినిధులు చేసిన విజ్ఞప్తికి సమాధానం చెపుతూ, మంత్రి ఈ ప్రకటన చేశారు. నెల్లూరు టౌన్ హాలులో ఈ సహకార సభకు శ్రీ వెంకటరెడ్డి ఈ ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

దళవారీగా, సమయబద్ధ కార్యక్రమం ప్రకారం వచ్చే మూడు సంవత్సరాలలో ఈ పథకాలు పూర్తిచేయగలమని ఆయన వివరించారు.

నెల్లూరుజిల్లాలో 228.31 లక్షల రూపాయలు ఖర్చయే 63 పథకాలు వున్నవని. వాటిపై 74.29 లక్షలు ఇప్పటివరకు ఖర్చు అయిందని ఆయన చెప్పారు. 1974–75 సంవత్సరంలో 36.97 లక్షలు, 75–76లో 61.60 లక్షలు. 76–77లో 55.45 లక్షల పథకాల పూర్తికి ఖర్చుచేయగలమని ఆయన చెప్పారు.

ఏ సంవత్సరానికి కేటాయించిన మొత్తం ఆ సంవత్సరమే ఖర్చు అవగలదని ఆయన అన్నారు.

కీర్తిశేషుడు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పి. డబ్ల్యు. డి. మంత్రిగావున్న కాలంలో ప్రారంభించి మధ్యలో నిల్చిపోయిన చిన్న నీటి పారుదల పథకాలు అన్నీ పూర్తి చేయగలమని శ్రీ వెంకటరెడ్డి హామీ ఇచ్చారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ శ్రీ అప్పు భక్తవత్సలరెడ్డి మహాసభకు అధ్యక్షత వహించారు.

జిల్లాలోని మెట్టప్రాంతాలకు కూడా ప్రయోజనకరంగా సోమశిల ప్రాజెక్టు అమలు

వర్గీకృత ప్రకటనలు

అమ్మకము

చెలుకు తోట ఫలసాయం

నిక్కవోలు సమీపమునమున్న రాళ్ళ అండ్రికలోని 12 ఎకరముల చెలుకు తోట ఫలసాయం వెల్లం అడుటకు లభ్యమైనది. క్రవర్ పెణాలు, 10 H. P. మోటారు అమ్మకమునకు కలవు. వివరములకు: పడాల హర గోపాలరెడ్డి. B. A. B. Sc (A 9) కిసాన్ ఫెర్టిలైజర్సు కంపెనీ కాకినాడ : ఫోను :-3855 & 4092

పోలీసు పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ చట్టం 1956 క్రింద స్థాపించబడినది)
హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు

మాచే శ్రీ కూకట్‌ఎల్లి రంగయ్య, అసిస్టెంటు ఇంజనీర్ (డిజైన్సు). చీఫ్ ఇంజనీర్స్ ఆఫీసు. నాగార్జున సాగర్ కెనాల్స్. హిల్ కాలనీ (508202) వారి జీవితముపై జారీ చేసిన నెంబర్లు 37576362 మరియు 37733637 గల పాలసీలు పోయినట్లు తెలియవచ్చినది. ఈ తేదీ నుంచి నెలరోజులలోగా మా కెలాంటి అభ్యంతరములు రాకున్నచో తిరిగి డూప్లికేటు పాలసీ జారీ చేయబడును.

(సం) కె. వి. వై. శాస్త్రి,
డివిజనల్ మేనేజరు

తేదీ: 14–10–74 హైదరాబాద్.

అనకాపల్లి మునిసిపాలిటీ

అనకాపల్లి మునిసిపాలిటీయొక్క పునర్విభజన కారణమై నిట్టి ఓటర్లు జాబితాలు అచ్చువేసి సప్లయిచేయుటకున్ను, బాదాము కాగితములు/బ్రౌను పేపరు/సప్లయి చేయుటకున్ను మరియు సీలువేసి పెండర్లను సదరు మునిసిపల్ కమిషనర్ చే తే 26-10-74 ది మధ్యాహ్నము గం. 4-00 ల వరకు స్వీకరింపబడి ప్రయత్నము వారిచే జారీచేయబడిన పెండరు రూల్సికి లోబడి అదేరోజున మధ్యాహ్నము అనకాపల్లి మునిసిపల్ ఆఫీసులో 4-30 గంటలకు పెండరుదార్లు సమక్షములోగాని, వారి ఏజంట్ల సమక్షములోగాని పెండర్లు తెరువబడును. తే 26-10-74 రోగా అచ్చువేసిన ఓటర్ల జాబితాలు సప్లయి చేయుపెండరు నిమిత్తము రు 2.00 లును, కాగితము సప్లయి చేయు పెండరు నిమిత్తము రు. 30 లు ధరావత్తు చెల్లింపవలెను

ఏమాత్రం 100 పేజీలు అచ్చువేయవలసియుండును. అర్హతు ఇచ్చిన 10 రోజులలోగా ఓటరు జాబితాలు అచ్చువేసి సప్లయి చెయవలెను. అర్హతు ఇచ్చిన మూడురోజులలోగా కాగితము సప్లయి చేయవలెను. పెండరు ఆమోదించిన మీదట పెండరుదార్లు అచ్చువలసి నిమిత్తము రు. 250 లును కాగితములు నిమిత్తము రు 30 లును అదనపు ధరావత్తుగా అర్హతు అందిన 3 రోజులలో నగదు రూపేణా చెల్లింపవలెను

మునిసిపల్ ఆఫీసు, సైల్/యస్. జగ్గిరెడ్డి,
కమీషనర్ & స్పెషల్ ఆఫీసరు.
10-10-74 అనకాపల్లి మునిసిపాలిటీ.

మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షుని ఎన్నికకు మేయరల్ పద్ధతి

కడప పురప్రముఖుల యోచన

కడప, అక్టోబరు 13—రాజకీయ అవినీతి నిర్మూలనకు, పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయమూ, సమానమూ అయిన అవకాశాలు లభించేందుకు కడప మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షి, ఉపాధ్యక్షి పదవుల ఎన్నికకు మేయరల్ పద్ధతి ప్రవేశపెట్టాలనే ప్రతిపాదన గురించి ఎనిమిదవ తేదీన ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో పురప్రముఖులు చర్చించారు.

మేయరల్ పద్ధతిలో, ప్రతి సంవత్సరం రోటేషన్ ప్రకారం పదవులు భర్తీచేస్తారు.

ఎనిమిదవ తేదీ జరిగిన సమావేశంలో ఎట్టి నిర్ణయం జరగనందున వచ్చే ఆదివారం తిరిగి సమావేశం జరపడానికి నిశ్చయించారు.

ప్రస్తుత ప్రతిపాదనకు అంగీకారం లభించి, అమలు జరిగినవత్సరంలో, కడప ప్రజలు బహుశా రాష్ట్రానికి మొత్తంమీదనే ఒక కొత్త ప్రయోగం చేపట్టినవారు కాగలరు.

ప్రభుత్వ న్యాయవాది శ్రీ టి. రాధాకృష్ణయ్యచెట్టి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ధాన్యం పర్తరులకు కలెక్టరు ఫజ్ఞప్తి

కడప జిల్లా కలెక్టరు ఇటీవల కడప, ప్రొద్దుటూరుకు చెందిన ధాన్యం పర్తరులను సమావేశపరచి పట్టణ ప్రాంతాలలోని పేద ప్రజలకు, కొత్త పంట మార్కెట్‌కు వచ్చేవరకు మూడు నెలల కాలం స్వల్పంగా చౌక ధరకు బియ్యం సప్లయి చేయవలసిందిని కోరారు.

స్వల్ప ఆదాయ వర్గాల ప్రజలకు కాస్త లప్పై సప్లయిచేసే బియ్యం రేపును కడప, ప్రొద్దుటూరులలో 15 కె.జి. లను, తాలూకా కేంద్రాలలో 10 కె.జి. లను పెంచాలని నిర్ణయించినట్టు కలెక్టరు తెలియజేశారు.

కడప బియ్యం పర్తరుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వి. సుబ్బయ్య, ఇతర పర్తరులు "ఆంధ్రజ్యోతి" విలేకరితో మాట్లాడుతూ, కడప పట్టణంలో బియ్యం రేషను మరి అయిదు కిలోలు పెంచేందుకుగాను అక్టోబరు నెలలో 800 క్వింటాళ్ళు, నవంబరు నెలలో 600 క్వింటాళ్ళు అందజేయడానికి అంగీకరించినట్టు చెప్పారు రాబోయే పంటకు పర్తరులు కట్టవలసిన లెవీ 500 క్వింటాళ్ళు ఇందులోనుంచి మినహాయిస్తారు.

శ్రీకాకుళంజిల్లాకు మరి అయిదుఆశ్రమపాఠశాలలు

మంజూరు: సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, అక్టోబరు 13— శ్రీకాకుళం జిల్లాకు మరి అయిదు ఆశ్రమ పాఠశాలలు మంజూరు అయినట్టు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీ రామమూర్తి నిన్న పత్రికా గోష్ఠిలో తెలియజేశారు.

స్థానిక ప్రభుత్వ కళాశాలలో "అఖిల భారత వ్యాధులకు వ్యతిరేకంగా యువకులు" కార్యక్రమానికి మంత్రి ప్రారంభోత్సవంచేస్తూ, మూఢనమ్మకాలు, పురాతన సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి కృషిచేయాలని యువకులకు విజ్ఞప్తిచేశారు.

ప్రిన్సిపాల్ శ్రీ డి. రామకృష్ణారావు మంత్రికి స్వాగతం చెప్పారు.

కొదురూరు

కోటబొమ్మాళి సమితిలోని కొదురూరు గ్రామంలో మంత్రి బహిరంగసభలో ఉపన్యసిస్తూ, మత్స్యకార్మికులు, బలహీనవర్గాల వారి పరిసితులపట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా శాసనసభ్యుడు శ్రీ కె. ఎన్. ఖుర్తా ప్రసంగిస్తూ, షెడ్యూలు కులాలు జాలరివారితో సమానంగా జాలరులకు కూడా అన్ని రాయితీలు ఇవ్వాలని కోరారు. దుర్భిక్ష నివారణ కార్యక్రమాలు చేపట్టాలని కూడా అభ్యర్థించారు.

గ్రామంలో రోడ్లు వేయాలని, గృహ సదుపాయాలు కల్పించాలని, ఆర్థికసహాయం చేయాలని కోరుతూ మంత్రికి విజ్ఞప్తిపత్రం సమర్పించారు. శ్రీ జి. ఎల్. నాయుడు అధ్యక్షత వహించారు.

సరసన్నపేట

సరసన్నపేటలో వెనుకబడిన వర్గాల సదస్సులో శ్రీ భాట్టంశ్రీరామమూర్తి ప్రసంగిస్తూ, దేశంలోవున్న ప్రస్తుత సంక్షేభాన్ని స్వార్థానికి వినియోగించుకోవలదని అక్షరసత్యదారులు, బ్లాక్‌మార్కెటీర్లు, కర్తీదారులను హెచ్చరించారు.

ప్రభుత్వ విధానాలకు మద్దతు నివ్వవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. సరసన్నపేటకు సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను మంత్రి మంజూరుచేశారు.

మంత్రి, గొఖలే శతసదనాన్ని సందర్శించారు. ఆయన వెంట ఆర్.డి.టి. శ్రీ తమ్మిరాజ్, జిల్లా సంక్షేమ శాఖాధికారి శ్రీ లక్ష్మీనారాయస్వామి, శ్రీ సుబ్బయ్య తదితర అధికార, అనధికార ప్రముఖులు కూడా వున్నారు.

మంత్రికి వివిధ వర్గాలవారు వినతి పత్రాలు సమర్పించారు.

స్థానిక కళాభారతి ఆధ్వర్యంలో కళాకారులకు జరిగిన సన్మానసభలో కూడ మంత్రి పాల్గొన్నారు.

2.5 లక్షలతో విశాఖపట్నం మునిసిపల్ ఆఫీసు నిర్మాణం

మంత్రి శ్రీ సుబ్బారాయుడుచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, అక్టోబర్ 13 — రెండు న్నరలక్షల రూపాయలవ్యయంతో నిర్మించే మునిసిపల్ ఆఫీసు భవనానికి మునిసిపాలిటీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నిన్న ఇక్కడ శంకుస్థాపన చేశారు.

పంచిసీటి గొట్టాలు వేయడానికి రోడ్లను త్రవ్వాలకాని తరువాత వాటిని తిరిగి పరమ్మతుచేయడం జరగలేదని మాజీ మునిసిపల్ చైర్మన్ శ్రీ రమణ, మాజీ మునిసిపల్ కౌన్సిలర్లు శ్రీ ఎల్లాజీరావు, శ్రీమతి ఎస్. అల్వార్‌దాస్ మంత్రికి ఫిర్యాదు చేశారు.

కోటిరూపాయలు ఖర్చుచేసిన తరువాత కూడా డ్రైనేజి పథకం పూర్తికాలేదని కూడా వారు ఫిర్యాదుచేశారు.

నిధులు లేకుండా ఎటువంటి అభివృద్ధి పథకాలనైనా అంగీకరించడం ప్రభుత్వానికి సాధ్యంకాని విషయం అని మంత్రి సమాధానం చెబుతూ పేర్కొన్నారు.

పన్నులు చెల్లించేవారు సక్రమంగా పన్నులు చెల్లించడం లేదని. కాని కొద్దిగా పన్ను పెంచితే మాత్రం కోర్టులకు ఎగుతున్నారని, బాధ్యతలు కాకుండా హక్కులు పట్ల ప్రతి వ్యక్తీ పట్టుబడుతున్నాడని శ్రీ సుబ్బారాయుడు అన్నారు.

ఇన్నాళ్ళుగా మీరు ఏమి చేస్తున్నారని మంత్రి ఫిర్యాదుచేసినవారిని అడిగారు. కౌన్సిల్‌లో వుండగా ఏమీ చేశారని అయిన మాజీ కౌన్సిలర్లను ప్రశ్నించారు.

మంత్రి కొన్ని చెడిపోయిన రోడ్లను చూసి, స్పెషల్ ఆఫీసర్‌తో చర్చలు జరిపారు.

సిటీ బస్సుల నిలుపుదల

పేటలను పెంచే విషయంలో పక్షపాత దృష్టితో లారీ, బస్సుల యజమానులు ప్రవర్తిస్తున్నారనే ఆరోపణతా నిన్నపట్టణంలో సిటీ బస్సులు, లారీలు, విశాఖపట్నానికి వచ్చే చుట్టుప్రక్కల ప్రాంతాల బస్సులు తిరగలేదు

ఇక్కడ నిరాహారదీక్ష చేస్తున్న లారీ కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ సూర్యనారాయణను కింగ్‌జార్జి ఆసుపత్రికి తరలించారు అని ఎరిస్టిలే సంతృప్తికరంగా వున్నట్లు పేర్కొంటున్నారు.

పితాపురం లయన్స్ క్లబ్

పితాపురం, అక్టోబరు 13— స్థానిక లయన్స్‌క్లబ్‌వారు మొన్న పితాపురం, కొత్తపల్లి చేర్చారు. ఉప్పాడలో ధనుర్మాసం సందర్భంగా టిటగస్ టాక్సైడ్ ఇంజక్షనేసు వెయ్యిమందికి ఇచ్చారు.

ఎనిమిదో రెండువేల మందికి కంటి పరీక్షచేసి, అవసరం అయినవారికి ఉచితంగా అపరేషన్లు చేయడానికి ఎత్తకొన్న వచ్చే నెలలో అనేకులు జరపడానికి వారు నిశ్చయించారు.

కరీంనగర్ జిల్లాలో రోడ్ల అభివృద్ధికి కృషి

అంచనాల సంఘం సమీక్ష

కరీంనగరం, అక్టోబరు 13 — మొన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ రోడ్ల వ్యవహారాల అంచనాల సంఘం సభ్యులు కరీంనగరం జిల్లాలో పర్యటించి రోడ్ల అభివృద్ధిగురించి పరిశీలించి, జిల్లాపరిషత్తు హాల్‌లో అధికార, అనధికారులతో చర్చలు జరిపారు.

శ్రీ సి. దాస్ ఈ కమిటీ అధ్యక్షులు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు, శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు ఇతర అధికారులు, అనధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

వివిధ వర్గాలనుంచి వచ్చిన వివరాలను కమిటివారు సేకరించారు. రోడ్ల అభివృద్ధి కోసం జిల్లాకు కేటాయించిన డబ్బు సరిపోదని వివిధ ప్రతినిధివర్గాలవారు తెలిపారు.

ఢిల్లీనుంచి ఇటీవల కరీంనగరం జిల్లాకు వచ్చిన కేంద్రరోడ్ల పరిశోధన సంస్థవారు చేసిన సూచనలను రోడ్లు, భవనాలశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ టి. బాస్కర్ కమిటికి వివరించారు.

జిల్లా పరిషత్తు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వి. ఎన్. సురేష్ జిల్లాకు రోడ్ల నిర్వహణ నిమిత్తం విడుదలచేసే డబ్బు చాలా తక్కువగావున్నదని సగం రోడ్లకుకూడా ఇది సరిపోదని తెలిపారు.

కరీంనగర్ జిల్లాలో రైలుమార్గాలు ఎక్కువగా లేవు కనుక. రోడ్ల అభివృద్ధిపట్ల ఎక్కువ శ్రద్ధచూపవలెనని సభ్యులు సూచించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ శ్రీనివాసరావు వందనసమర్పణతో సమావేశం ముగిసినది.

కమలాపురం ఆసుపత్రి

కరీంనగరం, అక్టోబరు 13— జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టరు ఎ. ఎస్. భద్రి కరీంనగరం జిల్లా కుటుంబ నియంత్రణ సమీక్ష సంఘం సమావేశంలో మాట్లాడుతూ, మొత్తం జిల్లాలో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 11555 కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేశారని, అందులో 349 వేసక్టమీ. 806 ట్యూబెక్టమీ అవరేషన్లని తెలిపారు.

కరీంనగరం జిల్లాలోని కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 137 శస్త్ర చికిత్సలుచేసి ప్రథమ స్థానం సంపాదించిందని. దానితర్వాత స్థానం 14 శస్త్రచికిత్సలు చేసిన ధర్మపురి కేంద్రానికి దక్కినదని తెలిపారు

గత నెలలో మొత్తం 404 శస్త్ర చికిత్సలు చేశారు.

శ్రీశైలం ప్రాజెక్టులో ఉపాధ్యాయుల సభ

శ్రీశైలం, అక్టోబరు 13— మొన్న శ్రీశైలంప్రాజెక్టు హైస్కూల్‌లో ప్రాజెక్టు ఉపాధ్యాయ సంఘం దూరదర్శనాన్యాన బహిరంగసభ జరిగినది. శాసనమండలి సభ్యులు శ్రీ పి. భుజంగరావు ప్రస్తుత ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఏడేడు సమస్యలను వివరించారు.

సభకు శ్రీ ఏరుమూరి ఆంజనేయులు అధ్యక్షతవహించారు. ప్రధాన అతిథిగా శాసనమండలి సభ్యులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ పాల్గొని ఉపన్యసించారు.

ప్రాజెక్టులోని ఏడ్లు.డి. వారు నిర్వహిస్తున్న అన్ని విద్యా సంస్థలను, నాగార్జునసాగర్ ప్రాజెక్టులోవలె విద్యాశాఖ యాజమాన్యంలోనికి మార్చివలవలెనని కోరుతూ వారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఆదిలాబాద్ జిల్లా పంచాయతీ ఉపాధ్యాయుల సంఘం ఎన్నిక

బాసర్, అక్టోబరు 13— రాష్ట్ర పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ కౌన్సిల్ సమావేశం ఇటీవల జన్నారంలో జరిగినది. రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ జి. లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. యాదగిరి మాట్లాడారు. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ కె. విశ్వనాథం, ఉపాధ్యక్షులు: శ్రీ కబీర్ అహమ్మద్, శ్రీ సి. నరసింహులు, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణ, సహాయకార్యదర్శులు, సర్వశ్రీ జి. లక్ష్మణ్, నరసింహారెడ్డి, చంద్రమౌళి.

కరీంసగరం జిల్లా సామిల్ కార్మిక సంఘం ఎన్నిక

కరీంసగరం, అక్టోబరు 13— ఇటీవల స్థానిక డాక్ బంగళాలో కరీంసగరం జిల్లా సామిల్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగినది. ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

గౌరవ అధ్యక్షులు శ్రీ డి అంజనేయులు. అధ్యక్షులు. శ్రీ బి రామన్న, ఉపాధ్యక్షులు : శ్రీ ఎమ్ డి. రఫియుద్దీన్, ప్రధాన కార్యదర్శి. శ్రీ సరసయ్య, సంయుక్త కార్యదర్శి: శ్రీ శ్రీహరి, కోశాధికారి . శ్రీ ఎం డి నజీరుద్దీన్.

పెనుగొండలో అష్టావధానం

పెనుగొండ, అక్టోబరు 13— ఎట్టిమగోదావరి జిల్లా పెనుగొండ కేంద్ర ప్రాథమికోపాధ్యాయుల ఉప్పర్యాన ఇటీవల "అభినవ భోజ" శ్రీ జువ్వాది లక్ష్మయ్య నాయుడు అధ్యక్షతన శ్రీ వెలిచి సుబ్బనారాయణ మూర్తి అష్టావధానం చేశారు.

శతావధాని శ్రీ మంతం బుచ్చిలింగప్పశాస్త్రి ఇందుకు అధ్వర్యం వహించారు గ్రామకరణం శ్రీ పరకాల హనుమంతరావు సూర్యనారాయణమూర్తి సభను ప్రారంభించారు.

కడప, ప్రొద్దుటూరులలో అల్పాదాయ వర్గాలవారికి అదనంగా బియ్యం సప్లయి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, అక్టోబర్ 13—కడప పట్టణంలో నెలకు 800 రూపాయలకు మించని ఆదాయం కల్గిన కార్డుహోల్డర్లకు అక్టోబర్, నవంబర్ మాసాలలో అదనంగా అయిదు కిలోల బియ్యం ఇస్తారు. ఈ బియ్యం ధర కిలో 1-70 పైసలు వుంటుంది.

జిల్లా కలెక్టర్, కడప ఆహారధాన్యాల వర్తకుల సంఘం అధ్యక్షులితో జయప్రదంగా జరిపిన చర్చల పర్యవసానంగా ఇది సాధ్యమైనదిగా తెలిసింది.

అక్టోబర్, నవంబర్ నెలలలో పట్టణంలోని తక్కువ ఆదాయం వర్గాలవారికిమేలి రకం బియ్యం సరఫరా చేసేందుకుగాను తమ ప్రైవేటునిల్వలనుంచి 1200 క్వింటాళ్ళ బియ్యం సప్లయిచేయడానికి తమ సంఘం అంగీకరించిందని సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వి. సుబ్బయ్య తెలియచేశారు.

కిలో బియ్యం రూపాయి 70 పైసలకు సప్లయిచేయడం వల్ల లక్షన్నర రూపాయల నష్టం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ విజ్ఞప్తిపై ప్రొద్దుటూరు వర్తకులు కూడా ఇటువంటి నిర్ణయమే గైకొంటున్నారు.

కడప, ప్రొద్దుటూరులలో కార్డుహోల్డర్లకు నెల కోటా 15 కిలోల బియ్యం, తాలూకా కేంద్రాలలో 10 కిలోల బియ్యం ఇస్తారని జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ లలిత్ మాథుర్ తెలియచేశారు.

కడప, ప్రొద్దుటూరులలో అల్పాదాయ వర్గాలవారికి అదనంగా ప్రతి కార్డుకు ఐదు కిలోల అదనంగా కిలో 1-70 పైసల చొప్పున మేలిరకం బియ్యం సప్లయి చేయడానికి అంగీకరించిన వర్తకుల వితరణను కలెక్టర్ ప్రశంసించారు.

హైదరాబాద్, అక్టోబర్ 13—ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నిర్వహిస్తున్న "బాల సాహిత్యం" పోటీలో పాల్గొనగోరే వారు తమ రచనలను అకాడమీకి పంపేతేదీని ఈ నెలాఖరువరకు పొడిగిస్తూ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు ప్రకటించారు.

కడవకొల్లు గ్రామ పంచాయతి

టెండరు నోటీసు

Roc No. 67/74-75 తేదీ. 7-10-1974

గన్నవరం తాలూకా కడవకొల్లు గ్రామ పంచాయతీలో ఈ దిగువ సుదహరించబడిన పనులు చేయుటకు ది. 28-10-1974 వ తేదీ సా॥ 4-00 ల వరకు పంచాయతీ సర్పంచ్‌గారిచేగాని వారిచే అధికారము పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు తీసుకోబడును. అదేరోజు సా॥ 4-30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. డిపాజిటు చెల్లించిన క్రమమైన రశీదును టెండరుతోపాటు జతపరచవలెను. అట్లు జతపరచబడని టెండర్లు నిరాకరింపబడును. షరతులు, తదితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరం	ఎనియొక్క విలువ	ధరావతు కట్టవలసినది
1.	వీరవల్లి మొఖాసా చెఱువు ఉత్తరపైపు బజారు మెటలు వేయుట	రు 4800 00	240-00
2.	వీరవల్లి మొఖాసాచెఱువు దక్షిణపుపైపు బజారు మెటలు వేయుట	రు 4400 00	220-00
3.	వీరవల్లి మెయిన్‌బజారు మరమ్మతు పనులు చేయుట	రు 2000 00	100-00

గమనిక : పై పనులకు వ్యవసాయ భూములపై వేసిన ప్రత్యేక పన్ను నిధుల నుండి ఖర్చు పెట్టబడును

(సం) వల్లభనేని రామచంద్రరావు,
సర్పంచ్
గ్రామ పంచాయతీ
కడవకొల్లు

పొన్నూరు మునిసిపాలిటీ

టెండరు ప్రకటన

Roc No. 5224/74B 1 Dt. 10-10-74

ది. 30-10-74 వ తేదీ సాయంత్రము 4-00 గం॥లకు పొన్నూరు మునిసిపల్ కార్యాలయములో మునిసిపల్ కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరువారిచేగాని లేక వారిచే అనుమతి పొందిన వారిచేగాని దిగువ షెడ్యూలులో తెల్పిన పర్యుంలకు పొన్నూరు మున్సిఎల్. రిజిష్టర్డు కాంట్రాక్టర్ల వద్ద నుండి సీలువేసిన టెండర్లు తీసుకొనబడి అదే రోజు సాయంత్రము 4-30 గం॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున సీళ్ళు విప్పబడును. ది. 28-10-74 వ. తేదీలోపల పొన్నూరు మునిసిపల్ ప్రెజిడీలో నిర్ణీతరుసుము చెల్లించి టెండరు షెడ్యూల్సు పొందవచ్చును. టెండరు ధరావతు ది. 30-10-74 వ. తేదీ మధ్యాహ్నం 1-00 గం॥ వరకు మాత్రమే స్వీకరింపబడును, ఏ కారణము తెలుపకయే టెండర్లు ఆమోదించుటకు లేక నిరాకరించుటకు పొన్నూరు మునిసిపల్ కౌన్సిలు వారికి అధికారముగలదు టెండరు షరతులు వగైరాలు ఆఫీసువని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును

షెడ్యూల్సు

వ. నెం.	పని వివరము	ఎస్టిమేటు విలువ	షెడ్యూలు ఖరీదు	టెండరు ధరావతు
(1)	(2)	(3)	(4)	(5)
1.	1974-75 సంవత్సరం పంపు సామాన్లు సప్లయి చేయుట	రూ. —	రు.పై. 2.06	రూ. 100/-
2.	7వ వార్డులో మాలచెర్వు ఉత్తరపు, దక్షిణపు మరియు తూర్పు ప్రక్కల రివిట్‌మెంటు పెంచి రిపేరు చేయుట	3.500/-	5-15	175/-
3.	10వ వార్డు యానాది కాలనీలోని R. C. C foot Bridge పెంపు చేయుట	3.200/-	5-15	160/-
4.	6 వ వార్డులో ముత్యాలమ్మదుర ఛానల్‌నుండి రోడ్డు జంక్షన్ నుండి రేపల్లె రోడ్డువరకు కల్వర్టు పెంచుట.	1.300/-	2-06	65/-
5.	5 వ వార్డులో శీతాలు శ్రీకృష్ణ ఇంటిప్రక్కగల నందుకు డ్రైనులు కడ C C స్లాబులు వేయుట	4.300/-	5-15	215/-
6.	అలవల ఛానలు (నిడి మార్జినులు చెవలు చేయుట	1.150/-	2-06	60/-
7	డిపంటు నిడుప్రోలు ఎంటాయిడ్ ఆఫీసుకు లీగవేసి. ఇనుప గేటు బిగించుట	3.200/-	5-15	160/-
8.	14 వ వార్డులో పి. హుస్సేన్ అహ్మద్ రోడ్డుకు C. C స్లాబులు వేయుట.	5.400/-	10-30	270/-
9.	11 వ వార్డులో C C రోడ్డునుండి దక్షిణమార వీధివరకుగల నందుకు C C స్లాబులు వేయుట	10.000/-	10-30	500/-
10.	10 వ వార్డులో పార్కు స్థలముచుట్టూ వెటురు తడికలు పెట్టుట	2.400/-	5-15	120/-
11.	2 వ వార్డులో సంటూరు-రేపల్లె రోడ్డు నుండి ఉత్తరపు చివరివరకు శ్రీ రంగపురం ఛానల్ పడమర కట్టపై రీ మెటలు వేయుట.	2.200/-	5-15	110/-

(సం) ఎస్. పి. సాంబశివనాయుడు,
కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసరు,
పొన్నూరు మునిసిపాలిటీ.

ఆకాశవాణి

మంగళవారం, అక్టోబర్ 15

విజయవాడ

ఉ॥ 7-30 భక్తి ఫిల్మ్ సంగీతం, 8-20 కోమండూరి కృష్ణమాచార్యులు: వయోలిన్ మ॥ 11-45 చిత్రతరంగిణి. 12-40 కార్మికుల కార్యక్రమం. 1-20 చిత్రతరంగిణి. 1-30 ప్రఖ్యాత చిత్రకారిణి పి. రాజ్యలక్ష్మితో ఫరియం. 2-10 చిత్రతరంగిణి. సా॥ 6-20 లలితసంగీతం. 6-30 పురాణ కాలక్షేపం. 7-00 రసమాధురి. 7-45 యువవాణి. 8-30 లలితసంగీతం. 9-15 స్పాట్ లైట్. 9-30 జాతీయ ప్రసంగం. 9-45 భీష్మవిజయం: కథాకాలక్షేపం పి. భ్రమరాంబ భాగవతారిణి

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6-40 సూక్తిముక్తావళి: సురభి నరసింహం. 7-30 ఎం. ఎల్. ప్రభుల్లు. 7-45 చిత్రసీమ. మ॥ 1-10 చిత్రసీమ. 1-30 వసితావాణి. సా॥ 5-30 ఎస్.ఎల్.ఎస్.శాస్త్రి వయోలిన్. 7-45 సంచికా కార్యక్రమం. 8-00 నాటిక. 9-45 ఫిల్మ్‌ట్యూన్లు.

హైదరాబాద్ — బి

ఉ॥ 7-05 లలితసంగీతం ఆర్. గిరిజా కుమారి. 7-20 ముఖాముఖి. 7-30 చిత్ర సీమ. 7-50 విద్యార్థిరంగం. 8-10 కె విజయలక్ష్మి. 8-45 ఫిల్మ్‌గానం. సా॥ 5-30 ప్రఖ్యాత కలగిరకరి. 6-45 చిత్రసీమ. 6-50 ఫిల్మ్‌గానం. 7-20 హైదరాబాదు కేంద్ర పారిశ్రామిక సెక్యూరిటీ బోర్డు శిక్షణ కళాశాల. 7-50 క్రీడాలోకం. 8-35 జగం సంగీతం. గీతారాయ్. ఇరానిగం. హెచ్. బిరద్వాజ్. కాంతాసర్వేసా.

మద్రాసు — ఎ

ఉ॥ 6-35 రాధ, జయలక్ష్మి. 7-30 టి.ఎం. సౌందరరాజన్. 7-45 చిత్రగానం. 8-00 హరిదిమంగళం రామచంద్రన్. గాత్రం. ఎ. ఎల్. వేదగిరి. వయోలిన్. కోయంబతూర్ ఎస్. రామస్వామి మృదంగం. మ॥ 12-02 కె. పి. లక్ష్మి. 12-50 వీణాపాణి శ్రీనివాసన్. కె. ఆర్. లక్ష్మి. 1-30 చిత్రగానం. 3-00 ఎ. పద్మనాభన్ సా॥ 5-10 పి ఎస్. గోవిందస్వామిపిళ్లై. నాదస్వరం. 8-00 పి. ఎస్. రామరావు. రామనాథపురం వెంకటాచలం వయోలిన్. మద్రాసు ఎ. కన్నన్: మృదంగం. 9-30 బిస్మిల్లాఖాన్: షెహనాయ్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లికు వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
శ్రీశైలం ప్రాజెక్టు సివిల్ సర్కిల్

ఈ దిగువ సుదహరించిన పనులకుగాను, సీలువేసిన టెండర్లు శ్రీశైలం సివిలు సర్కిలు, సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే, శ్రీశైలం ప్రాజెక్టుకాలనీలో వారి కార్యాలయమునందు 26-11-1974 సాయంత్రం గం. 4-00ల వరకు తీసుకొనబడును. అదే రోజున సదరు టెండర్లు సాయంత్రం గం. 4-10 నిలకు సూపరింటెండింగు ఇంజనీరువారిచే వారి కార్యాలయమునందు తెరువబడును.

వ. నెం.	పని పేరు	కంట్రాక్టు ఫారము	బయానా ధరావత్తు	టెండరు ఫారం ఖరీదు	కంట్రాక్టుకాల పరిమితి
1)	శ్రీశైలంప్రాజెక్టు కుడి వైపున పున్న కేప్ సు పేమెంటు కాంక్రీటులో నింపుట	L.S.	రు. 15,375/-	రు. 78/-	9 మాసములు (తొమ్మిది మాసములు)

2) టెండరు ఫారముల ఖరీదు ఒక పర్యాయము చెల్లించిన పిదప ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.

3) టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు, సూపరింటెండింగ్ ఇంజనీరు, శ్రీశైలం ప్రాజెక్టు, సివిల్ సర్కిలువారి పేర, శ్రీశైలం డాం తూర్పుపోస్టు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ అనుచిరునామాకు పంపుకొనవలయును. టెండరుఫారముల ఖరీదు శ్రీశైలం ప్రాజెక్టులో, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిమీద "పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్"శ్రీశైలం ప్రాజెక్టువారి ఖాతాకు డ్రాఫ్టు చెల్లించి, సదరు డ్రాఫ్టును దరఖాస్తులో పంపవలయును.

4) టెండరు ఫారములకు దరఖాస్తులు ది. 12-11-1974 వ తేదీలోగా పంపుకొనవలయును.

5 టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో ది. 1-11-1974 నుండి 22-11-1974 వరకు దొరకును. కోరిన ఎడల పోస్టులో పంపింపబడును. పోస్టులో ఖంపగోరువారు మూడు రూపాయల తపాలా బిళ్ళలు పోస్టు ఖర్చుల నిమిత్తము పంపవలయును.

6 పై సుదహరించిన పనికిగాను, 1వ తరగతి మరియు 2వ తరగతి కంట్రాక్టరులుగా రిజిష్టరయినవారు, రిజిస్ట్రేషన్ అర్హరు జతపరచి, దరఖాస్తులు పెట్టుకొనవలయును

మరా - శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు వారివద్ద రు. 50,000/-లు నిలకడధరావత్తు కలిగియుండిన, సదరు బాండు పూర్తి చేసిన కంట్రాక్టర్లపై ధరావత్తు క్రింద రూ 10 200/- చెల్లించుటకు అనుమతి ఇవ్వబడినది.

ఎస్. వి లక్ష్మీపతిరావు.
సూపరింటెండింగ్ ఇంజనీరు.
సివిలు సర్కిలు, శ్రీశైలం ప్రాజెక్టు.

శ్రీశైలం డాం తూర్పు పోస్టు
తేది. 2-10-1974

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

నెం 19/74-7a/2:017 Dt. 4-10-74

టెండరు గడువు 29-10-74 సా॥ గం 4-00 ల వరకు
టెండర్లు తెరచుకాలము : 29-10-74 తేదీ సా॥ గం 4-30 ల

గోదావరి బ్యారేజ్ ప్రాజెక్టు కొరకు కావలసిన దిగువ తెలియపర్చబడిన పంపు సెట్లు సప్లయి చేయుటకు ప్రసిద్ధి చెందిన సంస్థల నుంచి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి

క్రమ సంఖ్య	సెట్ల సంఖ్య	వివరము	H P	హ్యూటీ ఆఫ్ పంపు	హెడ్	డిశ్చార్జ్	వేగము	కేంద్రప్రభుత్వపు రేటు పెంపకము మీద ఆధారపడి
(1)	2 nos	సెంట్రీ ఫ్యూగల్ పంపుసెట్టు ఎలక్ట్రిసిటీతో నడిచేది	40 to 30	2 to 2 cusec	15 metres	100/100 mm	150/100 mm	టెండర్ నెం. 5-22
(2)	2 nos	సెంట్రీ ఫ్యూగల్ పంపుసెట్టు సెంట్రిఫిటీతో నడిచేది	30 to 15	2 to 1.5 cusec	15 metres	150/100 mm	150/100 mm	
(3)	2 nos	సెంట్రీ ఫ్యూగల్ పంపుసెట్ డీసెల్‌తో నడిచేది	30 to 15	2 to 1.5 cusec	15 metres	150/100 mm	150/100 mm	
(4)	3 nos	సెంట్రీ ఫ్యూగల్ పంపుసెట్ ఎలక్ట్రిసిటీతో నడిచేది	7.5 to 5	0.75 cusec(200 gpm)	15 metres	100/75 mm	75 mm	
(5)	1 nos	సెంట్రీ ఫ్యూగల్ పంపుసెట్ డీసెల్‌తో నడిచేది	7.5 to 5	0.75 cusec(200 gpm)	15 metres	100/75 mm	75 mm	

పై టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి. మెకానికల్ డివిజన్ ధవళేశ్వరం తూర్పు జిల్లా ఆంధ్ర వారిచే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇన్సుపేట బ్రాంచి రాజమండ్రిలో చెల్లింపు అయ్యేలా బ్యాంక్ డ్రాఫ్టు తీసుకొని ఎంపి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి. మెకానికల్ డివిజన్ ధవళేశ్వరం ఆంధ్ర. వారి కార్యాలయము నుండి 17-10-74 నుండి 26-10-74 (టెండరు షెడ్యూళ్ళను దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ: 17-10-74) తేదీ వరకు కార్యాలయము పనిచేయు అన్నిరోజులలో పనిగంటలలో పొందవచ్చును. రు. 5/-లు అదనంగా బ్యాంక్ డ్రాఫ్టు ద్వారా పంపిన తర్వాతనే టెండరు డాక్యుమెంట్లు పోస్టు ద్వారా పంపబడును. పోస్టు ద్వారా పంపబడినప్పుడు పోయినగూ, లేదా ఆలస్యంగా చేరినను ఈ డిపార్టుమెంటు ఎట్టి బాధ్యత వహించదు.

ఎక్సిక్యూటివ్ డిపాజిట్‌గా టెండరు విలువలో 2½%, మొత్తము ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్. జి.బి. మెకానికల్ డివిజన్, ధవళేశ్వరం, తూర్పుగోదావరి జిల్లా, వారిపేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ఇన్సుపేట బ్రాంచి. రాజమండ్రి వారికి చెల్లింపు అయ్యేలా బ్యాంక్ డ్రాఫ్టు టెండరులోజతపరిచియుండాలి.

(సం) పి. నాగేంద్రరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/జి.బి. మెకానికల్ డివిజన్,
ధవళేశ్వరం.

ధవళేశ్వరం-533125
తేది : 4-10-74

సమస్యలంటూ లేని తూర్పు జర్మనీ

పి. టి. ఐ. విలేకరి వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 13— ప్రపంచంలో పెద్దన్న దేశాలు ఇవుడు ప్రధానంగా నిరుద్యోగం, జనాభా సమస్య, ఆహార ధాన్యాల కొరతను ఎదుర్కొంటుండగా తూర్పు జర్మనీలో ఈ సమస్యలేవీ లేవని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నారు. తూర్పు జర్మనీ 25 వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ఆ దేశంలోని పెద్ద నగరాలలో పర్యటించారు.

తూర్పుజర్మనీలో గత పదేళ్ళుగా నిత్యావసరవస్తువుల ధరలు పెరగలేదని. ఉదాహరణకు 1960 లో అక్కడ పందదారకిలో 1.64 మార్కులుండగా. ఇవుడు కూడా అదే రేటులో వుందని ఆయన చెప్పారు.

నవంబర్ ఒకటవ తేదీన బెంగుళూరులో షెడ్యూల్డు కూలుల, తరగతుల ఆరికనహాయ సంస్థకు ప్రారంభోత్సవం జరుగుతుంది.

కర్నూలులో ఆర్. టి. సి. సాంస్కృతిక, క్రీడోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, అక్టోబర్ 13 — కర్నూలు డిపిఆర్ రోడ్డు రవాణా రిక్రియేషన్ క్లబ్ వారు తమ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు క్రీడా, సాంస్కృతికోత్సవాలను ఇక్కడ నిర్వహించారు.

రాష్ట్రంలో 36,000 మంది ఆర్.టి.సి. ఉద్యోగులు వుండగా తమ క్లబ్‌లో కేవలం 14,000 మంది మాత్రమే సభ్యులుగా చేరారని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ దాజీ తెలియచేశారు.

ప్రస్తుతం క్లబ్‌వద్ద 50 వేల రూపాయలు వున్నాయిని. త్వరలో హైదరాబాద్‌లో రిక్రియేషన్ క్లబ్ భవనం నిర్మించాలని సంకల్పంగానిని ఆయన తెలియజేశారు.

నవంబర్ అయిదవ తేదీనుంచి 19 వ తేదీవరకు కర్నూలులో రాష్ట్ర స్థాయిలో సాంస్కృతిక, క్రీడోత్సవాలను నిర్వహించనున్నట్లు శ్రీ దాజీ ప్రకటించారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ జి. రమణారావు నివేదిక సమర్పించారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పం. లక్ష్మీకాంతారెడ్డి ఈ సందర్భంగా సూచనీయమైన ఆవిష్కరించారు.

కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు.

డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి.వి. పవిత్రన్ ప్రసంగించారు. విజేతలకు శ్రీపతి పవిత్రన్ బహుమతులు అందచేశారు.

రౌంత శ్రీ జె. రాధాకృష్ణారెడ్డి స్వాగతం చెప్పారు. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. శ్రీనివాసరావు సాంస్కృతికోత్సవాలను ప్రారంభించారు. అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వెంకటరమణారెడ్డి క్రీడోత్సవాలను ప్రారంభించారు. క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ రాధాకృష్ణారెడ్డి వందన సమర్పణ చేశారు. అనంతపురానికి చెందిన శ్రీ మురళీధర్ చాంపియన్‌షిప్ గెలుచుకున్నారు. అదోని డిపో ఛాంపియన్‌షిప్ గెలుచుకున్నది. అదోని డిపో ప్రదర్శించిన "తెల్లవారింది" నాటికకు ప్రథమ బహుమతి లభించింది. కర్నూలు డిపో ప్రదర్శించిన "ఆత్మాహుతి" నాటికకు ద్వితీయ బహుమతి లభించింది.

ఆంధ్ర యూనివర్శిటీ
నోటిఫికేషన్

నెం. B. I. Sup/74

ది 21-10-74 సోమవారం సాయంత్రము గం. 2-00 ల నుండి గం. 4-00 ల వరకు ఇప్పుడున్న పెట్రిక్యులేషన్ (కొత్త రెగ్యులేషన్స్)లోని పార్టు I ఇంగ్లీషు సెకండ్ పేపరులో తిరిగి పరీక్ష జరుపబడును. అందువలన అభ్యర్థులు. వారియొక్క సెంటర్లలో ఇదివరలో ఇవ్వబడిన హాల్ టిక్కెట్లతో పరీక్షకు హాజరు కావలెను.

యూనివర్శిటీ ఆఫీస్,
వాల్తేరు.
ది 10-10-1974.

(సి హెచ్. శ్రీరామమూర్తి,)
కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్.

ప్రతి నుండి అధిక దిగుబడి పొందుటకు
జోలోన్ 35% ఇ.సి.
క్రిమిసంహారిణి ఉపయోగించండి.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయశాఖ వారిచే సిఫారసుచేయబడినది.
ఉత్పత్తిదారులు:
మైసూరు ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ (ఆంధ్ర)
పి. బి. నెం. 546, గాంధీనగర్
విజయవాడ-520001
పి. బి. నెం. 243, హైదరాబాద్-500001
నూనెవల్లి, నంద్యాల.
MICO
PEGD.

ప్రకటన

మెస్సర్స్ ఆటోమొబైల్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఇండియా లి.,

లాల్‌బహదూర్‌శాస్త్రి మార్గ్, భాండుప్, బాంబే-400078.

మెస్సర్స్ వేణుగోపాల్ ఆటో ఎంటర్‌ప్రైజెస్, లబ్బీపేట, ఇందిరారోడ్, విజయవాడ-10 వారిని మాచే తయారుచేయబడు లాంబ్రెట్టా-150, MAC175S స్కూటర్లు మరియు 3-వీలర్సు (ఆటోరిక్షాలు)కు, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా, గుంటూరు జిల్లాలకు అనుమతిపొందిన పంపిణీదారులుగా 1-10-74 నుండి నియమించుటకు సంతసించుచున్నాము.

1. ది. 21-10-74 న ఉదయం 10 గంటలనుండి పై అడ్రసునందు స్కూటరులకు, 3-వీలర్సు (ఆటోరిక్షాలు)కు ఆర్డరులు స్వీకరింపబడును.

2. నేటివరకువున్న ఆర్డరులకు సప్లయి చేసిన తరువాత, క్రొత్తగా స్వీకరింపబడు ఆర్డరులకు సప్లయి చేయబడును.

ప్రకటన

వేణుగోపాల్ ఆటో ఎంటర్ ప్రైజెస్

లబ్బీపేట, బందరు రోడ్ - విజయవాడ-10

మెస్సర్స్ ఆటోమొబైల్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారిచే లాంబ్రెట్టా 150 cc, MAC 175 S స్కూటరులకు, మరియు 3-వీలర్సు (ఆటో రిక్షాలు) ఆంధ్రప్రదేశ్‌నందలి కృష్ణా, గుంటూరు జిల్లాలకు చేయు అనుమతి పొందిన పంపిణీదారులుగా నియమింపబడితిమని ప్రకటించుచున్నాము. ది 21-10-74న ఉదయం 10 గంటల నుండి ఆర్డరులు స్వీకరింపబడుచున్నవని తెల్పుటకు సంతసించుచున్నాము.

నేటివరకు ఉన్న ఆర్డరులకు సప్లయిచేసిన తరువాత క్రొత్తగా స్వీకరింపబడు ఆర్డరులకు సప్లయి చేయబడును. వివరములకు పై అడ్రసునందు సంప్రదింపవలసిందిగా కోరుచున్నాము.

Suvarna

దులీప్ ట్రోఫీ సెమీఫైనల్స్

110 పరుగులు చేసి సెంట్రల్ జోన్ ఆలౌట్

నాగపూర్, అక్టోబర్ 13—ఇక్కడ జరుగుతున్న దులీప్ ట్రోఫీ సెమీఫైనల్స్‌లో నిన్న లోజన విరామ సమయం తరువాత పది నిముషాలకు పశ్చిమ మండలం జట్టుపై సెంట్రల్ జోన్ జట్టు 110 పరుగులు చేసి ఆలౌట్ అయింది. మొదటి ఇన్నింగ్స్‌లో పశ్చిమ మండలానికి 28 పరుగుల ఆధిక్యత లభించింది.

పాక్ హాకీ జట్టుపై ఆసియన్ టీమ్ గెలుపు

రావల్పిండి, అక్టోబర్ 13— నిన్న ఇక్కడ జరిగిన ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఆసియన్ టీము, పాకిస్తాన్ హాకీ ఫెడరేషన్ జట్టును 2-1 స్కోరుతో ఓడించింది.

ప్రపంచ చదరంగం పోటీలు

మాస్కో, అక్టోబరు 13— ప్రపంచ చదరంగం పోటీలు ఫైనల్స్‌లో తొమ్మిదవ పర్యాయం డ్రా చేయడానికి అనటోలి కార్పోవ్, విక్టర్ కోర్చ్‌నోయిలు అంగీకరించారు.

81 వ ఎత్తులో ఆట డ్రా అయింది. కార్పోవ్‌కు 2-0 ఆధిక్యత వుంది. విజయం సాధించాలంటే ఏ ఆటగాడైనా అయిదు గేములు గెలుపొందాలి.

దేవరపల్లిలో చెడుగుడు పోటీలు

దేవరపల్లి, అక్టోబరు 13— విజయవాడ జాలూకా దేవరపల్లిలో 31వ తేదీ నుంచి జిల్లా స్థాయి చెడుగుడు పోటీలు జరుగుతాయి. పోటీలో పాల్గొనదలచినవారు 22వ తేదీ లోపుగా కార్యదర్శి శ్రీ ఉగ్గి కోటేశ్వరరావుకు తెలియచేయవలెనని అధ్యక్షులు శ్రీ తొన్నల సాంబిరెడ్డి తెలియచేశారు.

కొత్త యూనివర్శిటీలకు కేంద్రం సహాయం

ఢిల్లీచే నిబంధనల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 13— ఏ విశ్వవిద్యాలయమైనా స్థాపించడం పిదప కారణాంతర్దృష్ట్యా హర్తరిగా సమర్థనీయమని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ అభిప్రాయపడితే తప్ప కొత్తగా ఏర్పాటుచేసే యూనివర్శిటీలకు ఇకముందు కేంద్రప్రభుత్వం గ్రాంట్లు లభించబోవని విద్యా మంత్రిత్వ శాఖ ఒక ఉత్తరువు ద్వారా స్పష్టం చేసింది.

కొత్త యూనివర్శిటీలకు గ్రాంట్లు ఖరీదుగల్లో లభించాలంటే కొన్ని ముఖ్యమైన కారణాలు వుండాలి. కొత్త యూనివర్శిటీ ప్రారంభించిన ప్రాంతంలో ఉన్నతవిద్యకు, పరిశోధనకు తగినన్ని అవకాశాలు లేకపోవడం ఈ కారణాలలో ఒకటి. వెనుకబడిన ప్రాంతాల పురోభివృద్ధికి లేదా ప్రాంతీయ అసమానతల నివారణకు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టడానికి కొత్త యూనివర్శిటీని నెలకొల్పడం రెండవది.

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ పట్టం కింద ఈ మేరకు ఉత్తరువు జారీఅయింది. ఈ నిబంధనలు వ్యవసాయ విశ్వవిద్యాలయం, లేదా ప్రత్యేకంగా సాంకేతిక విద్యనో, వైద్యవిద్యనో బోధించే యూనివర్శిటీలవ్వ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ పట్టం (1972) అమలులోకి వచ్చిన తర్వాత ఏర్పాటుచేసిన ప్రతి విశ్వవిద్యాలయానికి వర్తిస్తాయి.

ఢిల్లీలో మాస్కో బృందంచే 'రామాయణం' ప్రదర్శన

న్యూఢిల్లీ, అక్టోబర్ 13—మాస్కోలోని సెంట్రల్ చిల్డ్రన్స్ థియేటర్‌కు చెందిన ఒక బృందం న్యూఢిల్లీకి అరుదెంచింది. ఈ బృందంలో 46 మంది సభ్యులున్నారు

భారత పురాణేతిహాసం అయిన రామాయణాన్ని వీరు మూడురోజులపాటు ప్రదర్శిస్తారు.

కడచిన 14 సంవత్సరాలుగా ఈనాటకం మాస్కోలో ప్రదర్శింపబడుతున్నదని బృందం నాయకుడు వి. ఎల్. కోష్టుకోవ్ విలేకరులతో చెప్పాడు.

ఇండో-సోవియెట్ సాంస్కృతిక మార్పిడి ఎత్తకం కింద ఈ బృందం ఇండియాలో పర్యటించడానికి వచ్చింది.

"యు. పి. లో అదనంగా మూడుకోట్ల టన్నుల ఆహారోత్పత్తి సాధ్యం"

కేంద్రం పరిశోధనలో వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 14— ఉత్తరప్రదేశ్‌లో ప్రస్తుతం సాగుబడి క్రింద వున్న భూమిలో సగంకంటే తక్కువ భాగంలోనే మూడు కోట్ల టన్నుల అదనపు ధాన్యాలను పండించవచ్చు. ఆ రాష్ట్రంలో సాధించిన సస్య విప్లవాన్ని గురించి జరిపిన పరిశీలనలో ఈ విషయం వెల్లడైంది.

ఇట్టి పసిడి తర విజయాన్ని సాధించాలంటే అదనంగా ఎనిమిది లక్షల టన్నుల రసాయనపు ఎరువులు అవసరమౌతాయని కూడా ఈ పరిశోధన సూచిస్తున్నది. ఈ మేరకు ఆహారోత్పత్తి జరిగిన పక్షంలో ఇప్పటి వాడకం రేటు ప్రకారం 13.20 కోట్ల మంది ప్రజలకు కావలసిన ఆహార ధాన్యాలులభించగలవని అంచనావేస్తున్నారు.

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికార ప్రచురణగా వున్న "ఇండియాలో వ్యవసాయ పరిస్థితి" అన్న కరపత్ర తాజాసంచికలో ఈ వివరాలు ప్రకటింపైనాయి.

అధిక పలసాయాన్ని ఇచ్చే పంటల నుంచి ప్రస్తుతం అనుకొన్నంతగా దిగుబడిని సాధించలేకపోతున్నట్టు ఈ పరిశోధన తెల్పుతున్నది. ఉత్తరప్రదేశ్‌లో రసాయనపు ఎరువుల వాడకం చాల తక్కువగా వున్నట్టు ఈ అంచనాలు సూచిస్తున్నాయి.

వివిధ పరిశోధనకేంద్రాలలో వ్యవసాయదారుల పంటపొలాలలో నిర్వహించిన ప్రయోగాలనుబట్టి ఇరిగేషన్ సౌకర్యాలను, ఎరువులు, విత్తనాలు వగైరాలను, అధునిక పద్ధతులలో వ్యవసాయదారులకు శిక్షణను సమకూర్చిన పక్షంలో హెచ్చు దిగుబడి నిచ్చే పంటలద్వారా బీలైనంత మేరకు ప్రయోజనాలను సాధించడం వీలుపడగలదనికూడా ఈ అంచనాలు వివరిస్తున్నాయి.

ఎరువుల కొరతవల్ల బాధపడుచున్నారా ???
ఇక మీరు బాధపడనవసరములేదు.

ప్రతి నెలకూ ప్రతి పంటకూ ఉత్తమము మరియు ఉపయోగ్యము, మా

ఆర్గానిక్ మల్టిపుల్ మెన్యూరు (O M M.)

(జైవిక మరియు ఖనిజ ఎరువుల మిశ్రమము)

కర్నాటక ఫర్టిలైజర్ కంపెనీ(ప్రై)లిమిటెడ్, బెంగుళూర్

వారిచే తయారు చేయబడినది

పర్మిట్లు అవసరములేదు ! ఎరువుల కొరత లేదు!

కర్నాటక మరియు తమిళనాడు ప్రదేశములో విరివిగా వాడబడుచున్న ఈ ఎరువులు అమ్ముటకు ఈ క్రింది పేర్కొన్న ప్రదేశములలో ఏజెంట్లు కావలయును.

విజయవాడ	కంకిపాడు	పామర్రు	గుడివాడ
గన్నవరం	తల్లపల్లి	కైకలూరు	ముదినేపల్లి
జగ్గయ్యపేట	నందిగామ	నాగాయలంక	కంచికచర్ల
చైలవరం	నూజివీడు	హా. ఇంక్స్	తేలప్రోలు
కోచిపూడి	పిన్నమ్మపేట	పమిలీపట్నం	బంటుమిల్లి
అవనిగడ్డ	నిడుమోలు	ఆకిరివల్లి	కొడారి
			తిరువూరు

గవర్నమెంటువారిచే సిఫార్సు చేయబడిన పై ఎరువులకు కృష్ణాజిలా సోల్ డిస్ట్రిబ్యూటర్స్.

విజయరాజ్ ఏజన్సీస్,

శివాలయంవీధి, ఉయ్యూరు.

వివరములకు నేడే సంప్రదించండి.



కుమారి వాణిశ్రీ
అద్భుత నటనాప్రతిభ
తారస్థాయినందుకున్నదని
ప్రేక్షకులుప్రశంసిస్తూన్న
రంగులచిత్రం!
తప్పక
చూడండి!

గోలీకృష్ణామూవీస్ వారి కృష్ణంరాజు సమర్పించు
కృష్ణవేణి
ఈస్మన్‌కలర్
దర్శకత్వం విమధుసూదనరావు నిర్మాత చలపానిగోపి
సంగీతం లక్ష్మీకాంతమ్ లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్

దీపావళి సంరంభంలో
మీ కళ్లకు మిరుమిట్లుగొలిపే ఆకర్షణ
అందమైన వస్త్రాలను
వెంటనే కొనండి
10-10-74 నుంచి
14-11-74 వరకు
10% రిబేటు

ELEGANT

దీపావళి-రోజు మీ ఇంటిని జీవితాన్ని ఉల్లాసంగా, మనోహరంగా వుంచుతుంది సీతాకోక చిలుకచే పిలిపిమ్మబడే రమణీయ రంగుల రాట్నానికి రండి.
మీ మనస్థితికి, బడ్జెట్‌కు సరిగ్గా వస్త్రము సీతాకోక చిలుక కలిగివున్నది.
నిల్వు చేరా కాటన్, శుద్ధమైన సిల్కులు, కాంచీపురం, ఆరణి, సుందరకోణం, క్రిస్ప్ కాటన్ చీరలు, బోలెలు, లుంగీలు, పర్నిషింగ్ ఫాబ్రిక్స్ మరియు డ్రెస్ మెటీరియల్స్ ఏవైనా కొనండి.
నగదు మరియు క్రెడిట్ నోట్లపై 10% రిబేటు లభించును. అన్ని కో ఆప్‌టెక్స్ ఎంపోరియంలలో లభించును.

కో-ఆప్‌టెక్స్
HANDLOOM FABRICS
Butterfly is Handloom
your money's worth

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada 10.
Editor . Narla Venkateswara Rao.